ఆదివారం

ప్రజాశక్తి

నవంబర్ 3, 2002

పి.శ్రీనిక
5సం॥, 3.11.1997
జ్యోతి, సాయిరాం
షాబాద్- రంగారెడ్డి

హ్యాపీ బర్త్‌డే

(3-11-2002 నుండి 9-11-2002 వరకు)

దివి జాహ్నవి
10 సం॥, 3.11.1993
దివి. రజిని-సాయిబాబు
రేపల్లె, గుంటూరు జిల్లా.

పాటిబండ్ల అకుల్‌సాయి
4సం॥, 4.11.1998
సునీత-నాగేశ్వరరావు
నవభారత్ నగర్- గుంటూరు

ఋత్విక్, సాత్విక్
1సం॥, 5.11.2001
కాత్యాయని, శ్రీనివాస్
సత్యనారాయణ పురం-విజయవాడ

దాకే వినోద్
9సం॥, 5.11.1993
ప్రభావతి-శ్యామసుందరరావు
పాశర్లపూడిబాడవ-తూ॥గో జిల్లా

సిహెచ్. మాధవీలత
3సం॥, 6.11.1999
కృష్ణవేణి- త్రినాథ్
అరసవిల్లి- శ్రీకాకుళం

పద్యాల నాగబాబు
5సం॥, 6.11.1995
పద్యాల క్రిష్ణ కుమారి, కమలనాభుడు
గుంటూరు జిల్లా.

ఎం.సి. సుస్మిత శెట్టి
7సం॥, 7.11.1995
ప్రేమ-చంద్రశేఖర్ శెట్టి
నకరేకల్- నల్లగొండ

మండ్ల స్వర్ణ సాగర్
6సం॥, 4.11.1996
హెలీనారాణి-బెంజమిన్
వజ్రకరూరు- అనంతపురం

టి.క్రాంతి కుమార్
8సం॥, 8.11.1994
విజయరత్నా-రాజరత్నం
రాజేంద్రనగర్- రంగారెడ్డి జిల్లా

అల్వాల రోహిత
సంధ్య-మల్లేష్
దండేపల్లి-ఆదిలాబాద్

శిరీష
1సం॥, 8.11.2001
సునీత-మహేష్
బాకర్ సాహెబ్ పేట-శ్రీకాకుళం

ఎ.వర్ష
9సం॥, 8.11.1993
ఎ.వాణి-నర్సింగరావు
అశోక్‌నగర్ -హైదరాబాద్

శ్రీనాథ్
3సం॥, 9.11.1999
జ్యోతి-సాయిరాం
షాబాద్-రంగారెడ్డి

ఎం. దిలీప్
2సం॥,9.11.2000
మంజుల- అప్పారావు
రాగోలు - శ్రీకాకుళం

జీర్ణకోశ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

ఎండోస్కోపీ విధానాలు

- ఎండోస్కోపీ
- కొలనోస్కోపీ
- ఇఆర్‌సిపి
- ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్
- కాప్స్యూల్ ఎండోస్కోపి

రేడియోలాజికల్

- ఎక్స్-రే
- బేరియం స్టడీస్
- అల్ట్రాసౌండ్
- సిటి -స్కాన్
- మాగ్నెటిక్ రిసోనెన్స్ ఇమేజింగ్ (ఎమ్ఆర్ఐ)

మరికొన్ని ఇతర పరీక్షలు

- మానోమెట్రి
- పిహెచ్‌మెట్రి
- వైరల్ పాలిమరేస్ చెయిన్ రియాక్షన్
- బయోప్సి
- రక్త పరీక్షలు

వైరల్ ఇన్‌ఫెక్షన్ ద్వారా గాని, ఫాల్సిపెరమ్ మలేరియా, లిచ్‌స్ట్రెక్టీవ్ జాండిస్, కొన్ని మందులు తీసుకున్న ఫలితంగానో, లేనిచో మత్తు పానీయాలు అతిగా తీసుకొనుట వల్లనో రావచ్చును.

ముఖ్యంగా ఐదు రకాల వైరస్‌లు ఎ, బి, సి, డి, ఇ జాండీస్‌ను కలిగించును. అందులో 'బి', 'సి' వైరస్, క్రానిక్ హెపటైటిస్‌ను కలుగజేయగలవు. మలేరియా వ్యాధిలో కూడా జాండీస్ వచ్చే అవకాశం ఉన్నది. అందువలన త్వరితగతిలో పరీక్ష, నిర్థారణ చేయడం ముఖ్యం.

లేనిచో అపాయకర పరిస్థితి సంభవించవచ్చు.

జీర్ణకోశానికి సంబంధించిన వ్యాధులున్న రోగులకు నూతన విధాన పరీక్షలు, కొత్తగా కనిపెట్టబడిన మందులు, శస్త్రచికిత్స పద్ధతుల ద్వారా వ్యాధులు నయం చేయడానికి ఉపయోగపడు తున్నాయి. ఉదాహరణకు కొత్తగా కనిపెట్టబడిన "పెగ్ ఇన్‌టర్‌ఫెరాన్' 'బి' వైరస్, 'సి' వైరస్‌కు సంబంధించిన జాండీస్‌కు ఉపయోగ పడును. అలాగే 'అక్ట్రియొటైడ్' అనునది కార్సి నాయిడ్ అను జబ్బుకు, కాలేయానికి సంబంధించిన క్యాన్సర్‌కు కూడా వాడబడును. ఇలాగే ఇన్‌ఫ్లిక్సిమాబ్ క్రాన్స్ జబ్బుకు వినియోగపడును. చివరిగా మత్తు పానీయాలకు దూరంగా ఉండటం, జాండీస్ వంటి జబ్బులను నివారించడం, చుట్టు పక్కల వున్న పరిసరాలను శుభ్రంగా వుంచుకొనడం ద్వారా సమాజంలో చాలా వ్యాధులను అరికట్టవచ్చును. సంఘంలో సైన్స్ ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ కూడా ప్రతి మనిషికి వైద్య సౌకర్యం ఇవ్వగలగడం చాలా ముఖ్యం.

★

పక్షవాతం రోగులకు పునరావాస వైద్యం

శరీరంలో ఒక ప్రక్క కాలూ, చేయీ పనిచేయక పోయినా కొంత మంది మిగతా విషయాల్లో బాగానే ఉంటారు. చేతిని మడతపెట్టి, కాలును భారంగా కదుపుతూ నడుస్తుంటారు. ఇతరుల అండతో సుదీర్ఘమైన శేష జీవితాల్ని గడుపుతుంటారు.

వీరికి కాలూ చేయీ మామూలుగా రావాలంటే కొన్ని విధాల ఎక్సర్‌సైజుల ద్వారా మాత్రమే సాధ్యమవుతుంది. దీనినే పునరావాస వైద్య విధానము (Rehabilitation Medicine) అంటారు. దీని గురించి ప్రజలలో పూర్తి అవగాహన లేదు. పావురాల నెత్తురు పూయడం, మిషన్ తొక్కడం, బంతిని అరచేతితో నొక్కటం లేదా స్వంతంగా తోచిన ఎక్సర్‌సైజులు, మర్దన చేయడం జరుగుతుంది. వీటిలో కొన్ని హానికరం కూడా. అందువలన ఇలాంటి వారిని రిహాబిలిటేషన్ ద్వారా మామూలు మనుషులుగా మార్చవచ్చును.

పునరావాస వైద్యంలో ఫిజియో థెరపి, ఆక్యుపేషనల్ థెరపి, సైకో థెరపి, జిమ్నాస్టిక్ అనే విభాగాలు ఉంటాయి. యోగా కూడా కొంత వరకు సాయపడుతుంది. ఒకసారి బలహీనపడిన కండరాలకు బలం చేకూర్చటం మందుల వలన సాధ్యపడదు.

కొన్ని భంగిమలలో పడుకొనుట, కూర్చొనుట, దిన చర్యలను ప్రత్యేక రీతిలో చేయటం వలన ఇది సాధ్యమవుతుంది. ఈ ఎక్సర్‌సైజులు మందులకు ప్రత్యామ్నాయం కాదు. ఇంగ్లీషు, హోమియో, ఆయుర్వేదం ఏ విధానంలో మందులు వాడుకుంటున్నా రిహాబిలిటేషన్ వైద్యం (థెరపి) పనిచేస్తుంది. ఈ ఎక్సర్‌సైజులు చేసేవారు మందులు ఆపకుండా వారి డాక్టరుగారు చెప్పినట్లు వాడుతూనే ఉండాలి.

పునరావాస వైద్యం చేయకపోయినా కొంత మంది 4-6 వారాలలో పూర్తిగా నడవగలిగి మామూలుగా అవుతారు. దీనినే Spontaneous Recovery అంటారు. అలాకాని వారిలో కొందరిలో కాలు మామూలుగా వచ్చి చేయి సరిగా రాకపోవచ్చు లేదా చేయి సరిగా వచ్చి కాలు సరిగా రాకపోవచ్చు. వీటిని అలా వదిలివేస్తే కొన్నాళ్ళకు కండరాలు గట్టిపడిపోతాయి. ఏదో ఒక కదలిక (Spastic Movement) వస్తుంది. కాని అది ఉపయోగం లేని కదలిక మాత్రమే. అందుకే కాళ్ళూచేతులు భారంగా కదుపుతున్నట్లనిపిస్తుంది. ఎక్సర్‌సైజులు చేయటం ద్వారా సరైన కదలికలను (Controlled Movement) సాధించవచ్చును.

1. పక్షవాతం వచ్చి 4-6 వారాలు గడచినా, కాలు, చేతికి బలం రానప్పుడు ఈ ట్రీట్‌మెంట్ మొదలు పెట్టాలి.
2. మందులతో వైద్యం పూర్తి అయి ఇంటికి వెళ్ళమన్న తరువాత ఎక్సర్‌సైజులు మొదలు పెట్టవచ్చు.
3. 6-8 నెలలలోపు సాధన పూర్తిచేస్తే ఫలితాలు బాగుంటాయి. ఒకటిన్నర సం॥ దాటిన తరువాత కండరాలు బాగా బిగుసుకుపోతాయి.
4. తోడుగా ఒక మనిషి ఉండి శ్రద్ధగా చెప్పింది చేయాలి. పేషెంటుతో సహకరించాలి.
5. చెప్పింది అర్థం చేసుకునే మానసిక స్థితి పేషెంట్‌కు ఉండాలి.

దీని వలన ఉపయోగాలు : ట్రీట్‌మెంట్ పూర్తి అయిన తరువాత వారి పనిని వారు చేసుకుంటూ శేషజీవితాన్ని ఇతరులకు భారం కాకుండా గడపవచ్చు. వయసు తక్కువ వారయితే తిరిగి వారి వృత్తిని చేపట్టవచ్చు.

★

అంపశయ్య నవీన్

నేను, మా ఆవిడ హైదరాబాద్‌లో ఉంటున్న మా అమ్మాయి వాళ్ళింటికెళ్ళాం. మా మనవరాలి బర్త్‌డేకు తప్పకుండా రావాలని మా అమ్మాయి, అల్లుడూ... ఇద్దరూ ఫోన్ చేశారు.

మేం వెళ్ళిన మర్నాడే మా పెద్దమనవరాలి నాల్గో బర్త్‌డే చాలా గ్రాండ్‌గా జరిగింది. మా అమ్మాయి, అల్లుడూ... ఇద్దరూ ఉద్యోగాలు చేస్తున్నారు. అందువల్ల ఆమె కొలీగ్స్, ఈయన కొలీగ్స్ చాలా మందొచ్చారు. ఇంకా సిటీలో ఉన్న మా బంధువులు, ఫ్రెండ్స్ కూడా చాలా మందే వచ్చారు. మా మనవరాలి ఫ్రెండ్స్... దాని వయసు వాళ్ళు కూడా చాలా మందొచ్చారు – చిన్నలూ, పెద్దలతో వాళ్ళ ఇల్లు కళకళలాడిపోయింది. చాలా పెద్ద బర్త్‌డే కేక్.. ఏదో పెద్ద బేకరీ నుండి తెప్పించారు. బర్త్‌డే కేక్ కట్ చెయ్యడం, పిల్లలూ, పెద్దలూ అందరూ చప్పట్లుకొడ్తూ హాపీబర్త్‌డే టూ యూ" అని చెప్పడం.... మా మనవరాలు రమ్య తన ఫ్రెండ్స్ కందరకూ బర్త్‌డే కేక్ కట్ చేసి పంచడమూ... వచ్చిన గెస్ట్స్ అందరూ రమ్య దగ్గరకు వెళ్ళి, అక్షింతలు వేసి దాని చేతికేదో ఒక ప్రెజెంటేషన్ ఇవ్వడంలాంటివన్నీ చాలా సరదాగా జరిగిపోయాయి.

భోజనాలు చేసి అందరూ రమ్యకు 'బై' చెప్పి వెళ్ళిపోయారు. మా రమ్య తన బర్త్‌డే ఫంక్షన్‌ని అనుక్షణం బాగా ఎంజాయ్ చేసిందని దాని ముఖం చూస్తే తెలిసిపోయింది. అందరూ వెళ్ళిపోయాక నేను మా అమ్మాయినడిగాను "ఈ ఫంక్షన్‌కు ఎంతఖర్చయ్యిందేమిటి?" అని

"ఇంకా లెక్కలు చూళ్ళేదు గానీ పదివేలన్నా అవుతుంది నాన్నా" అంది మా అమ్మాయి.

"బర్త్‌డేకి పదివేలు ఖర్చు చెయ్యడం అవసరమా? ఆ డబ్బు ఏ బాంక్‌లోనో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే భవిష్యత్‌లో దానికెంతో ఉపయోగపడేదిగా...." అన్నాను.

"మీరట్లాగే అంటారు నాన్నా! దాని ఈ ఏజ్‌లో బర్త్‌డేని ఈ మాత్రమన్నా చెయ్యకపోతే ఎలా? దాని బర్త్‌డే ఫంక్షన్‌ని అదెంతగా ఎంజాయ్ చేసిందో చూశారా? ఈ మధ్య దాని ఫ్రెండ్స్ బర్త్‌డేలకి వెళ్ళిందది... వాళ్ళ బర్త్‌డేలయితే ఇంకెంత గ్రాండ్‌గా జరిగాయో!" అంది మా అమ్మాయి.

"ఇప్పుడు జరుగుతున్నదిదే... ఒకర్ని చూసి ఒకరు... బర్త్‌డేలను, పిల్లలు పుట్టగానే వాళ్ళను ఉయ్యాల్లో వేసే ఫంక్షన్స్‌నీ, ఎంగేజ్‌మెంట్లను, పెళ్ళిళ్ళను చాలా గ్రాండ్‌గా.. వేలు, లక్షలు ఖర్చు పెట్టి చేస్తున్నారు.. మన మధ్య తరగతి వాళ్ళకు ఇలాంటి ఫంక్షన్స్ స్టేటస్ సింబల్స్‌గా మారిపోయాయి. మనల్ని చూసి లోయర్ మిడిల్ క్లాస్ వాళ్ళు, లోయర్ క్లాస్ వాళ్ళు కూడా ఇలాంటి ఫంక్షన్స్‌ని గ్రాండ్‌గా జరపాలని ప్రయత్నించి ఆర్థికపరమైన ఇబ్బందుల పాలవుతున్నారు. ఇలాంటి ఫంక్షన్స్ మీద ఇంత డబ్బు తగలెయ్యటం శుద్ధదండుగ" అన్నాను.

"మీరన్నీ సిద్ధాంతాలు మాట్లాడతారు నాన్నా! మీ కాలానికి, ఇప్పటికీ పరిస్థితులు చాలా మారిపోయాయి. ఇలాంటి ఫంక్షన్స్‌ని ఈ మాత్రమైనా గ్రాండ్‌గా చెయ్యకపోతే సమాజంలో మనకు విలువేం ఉంటుంది. మాకున్నది ఒక్కతే ఒక్క అమ్మాయి. దాని బర్త్‌డేకు ఓ పదివేలు ఖర్చు పెట్టి దాన్ని సంతోషంగా ఉంచకపోతే ఎలా?" అంది మా అమ్మాయి.

మా అమ్మాయి వాదనలో కూడా నిజముందేమోననిపించింది.

ఆ రాత్రి అందరమూ నిద్రపోయేటప్పటికి అర్ధరాత్రి దాటిపోయింది. తనకొచ్చిన ఎన్నో అందమైన బొమ్మల్ని పక్కలో పెట్టుకొని రమ్య నిద్రపోయేటప్పటికి అర్ధరాత్రి దాటిపోయింది.

ఆ మర్నాడు ఉదయం ఏడింటికే మా అమ్మాయి నిద్రలేపి స్కూలుకు పంపించడానికి ప్రయత్నించింది. కానీ రమ్య ఎంతకూ నిద్రలేవలేదు. మా అమ్మాయి "స్కూలుకు టైమవుతోంది. త్వరగా లేవాలి రమ్యా!" అంటే "నేనీరోజు స్కూలుకెళ్ళనని" రమ్య మొండికేసింది. మా అమ్మాయి చాలాసేపు రమ్యను బుజ్జగించి లేవడానికి ప్రయత్నించింది. "ఎనిమిదిన్నరకల్లా ఆటో వాడొచ్చేస్తాడు – అప్పటి వరకు దీన్ని రెడీ చెయ్యకపోతే వాడు ఒక్క క్షణం కూడా ఆగకుండా వెళ్ళిపోతాడు. ఇప్పుడేం చెయ్యాలి" అంది మా అమ్మాయి.

"చిన్న పిల్ల.. దానికింకా బర్త్‌డే మూడ్ పోలేదు. ఈ ఒక్కరోజూ స్కూలుకు పంపించకపోతే ఏమవుతుంది? దాన్ని పడుకోనియ్" అన్నాం నేనూ, మా



ఆవిడ.

"మీరలాగే అంటారు.. ఒక్కరోజు స్కూలుకు రాకపోతే వాళ్ళ హెడ్‌మిస్ట్రెస్ చాలా గొడవ చేస్తుంది. పాతికవేలు డొనేషన్ కట్టి ఆ స్కూల్లో జాయిన్ చేయించాం. నెలకు మూడు వందలు ఆటోవాడికి. దాని పుస్తకాల మీద వెయ్యి రూపాయలు ఖర్చు పెట్టాం. దాని మీద యూనిఫాం మీద మరో వెయ్యి ఖర్చయింది. ఇంతడబ్బు ఖర్చు పెట్టాక ఇది స్కూలుకు వెళ్ళకపోతే ఎలా? ఈ రోజేకాదు. ప్రతిరోజూ ఇది ఇలాగే చేస్తుంది. దీన్ని పొద్దున్నే లేపి, స్నానం చేయించి, యూనిఫాం వేసి, అన్నం తినిపించి స్కూలుకు పంపించేటప్పటికి నా తల ప్రాణం తోకకొస్తోంది. ఇట్స్ రియల్ హెల్!" అంది మా అమ్మాయి వసంత.

"హాయిగా ఆడుకునే వయస్సు... ఈ వయసులో దానికి స్కూలేమిటి? మోపెడు పుస్తకాలేమిటి? వేలకు వేలు ఖర్చేమిటి? పొద్దున్నే దాన్ని ఆటోవాడొచ్చే టైమ్‌కు రెడీ చెయ్యాలన్న ఈ టెన్షనేమిటి? ఐదేళ్ళ వరకు చిన్న పిల్లల్ని వాళ్ళ మానాన వాళ్ళను వదిలెయ్యాలి?" అన్నాన్నేను.

"మీరు మళ్ళీ సిద్ధాంతాలు చెప్పకండి నాన్నా.... ప్రపంచం ఎంత వేగంగా కదిలిపోతున్నదో మీరు గమనించడం లేదు మీరు... దీని ఏజ్ వాళ్ళందరూ చక్కగా స్కూలుకెళ్ళి చదువుకుంటుంటే దీన్ని ఇంట్లో పెట్టుకొని హాయిగా ఆడుకోవే అని చెప్పమంటారా? అట్లా చేస్తే ఇదెంత వెనకబడిపోతుందో తెలుసామీకు?" అంది వసంత.

అలా అంటూనే నిద్రపోతున్న రమ్య వీపు మీద రెండు దెబ్బలేసింది. అది పెద్దగా ఏడుస్తూ లేచి కూర్చుంది. అలా ఏడుస్తున్న రమ్యను బలవంతంగా బాత్‌రూంకు తీసుకెళ్ళింది. బ్రష్‌తో పళ్ళు తోమింది. స్నానం చేయించింది. నెత్తి దువ్వింది. యూనిఫామ్ వేసింది. ఇవన్నీ జరుగుతున్నంత సేపూ రమ్య హృదయ విదారకంగా ఏడుస్తూనే ఉంది. దాని ఏడుపు వింటున్నంత సేపూ నా గుండెల నిండా బోల్డు బాధ... ఇంత చిన్న పిల్లల పట్ల వాళ్ళ తల్లులు ఇంత క్రూరంగా ప్రవర్తించడవేమిటి? ఒక్కరోజు స్కూలుకు పంపించకపోతే ఏమవుతుంది ? అనుకున్నాను. కానీ మన మాటలు వీళ్ళు వినిపించుకునేలా లేరు.

ఎనిమిదిన్నరకల్లా ఆటో వచ్చేసింది. అప్పటి వరకు మా వసంత ఎన్నో ట్రిక్స్‌ని ఉపయోగించి.. సామ, దాన, భేద, దండోపాయాలన్నీ ఉపయోగించి రమ్యను స్కూలుకు పంపించడానికి తయారు చేసింది. ఇక స్కూలుకు వెళ్ళక తప్పదనుకున్నదేమో.. ఎంత ఏడ్చినా వీళ్ళు నన్నిక వదిలిపెట్టరనుకున్నదేమో... పాపం రమ్య కూడా పుస్తకాలు బ్యాగ్ వెనకేసుకొని, ఏడవడం మానేసి నాకూ, మా ఆవిడకు 'బై' చెప్పేసి ఆటోలో వెళ్ళికూర్చుంది. అప్పటికే ఆ ఆటో నిండా చిన్న చిన్న పిల్లలు... ఆ ఆటోకు చుట్టూ పెద్ద బ్యాగులు వేలాడుతున్నాయి. మా రమ్య బ్యాగ్‌ను కూడా ఆటోవాడు ఆటోకు ఓ పక్కన వేలాడదీశాడు. ఆ ఆటోలో ఓ పదిమంది పిల్లల్ని ఒకర్నిమీదొకర్ని కూర్చోబెట్టాడు. కొందరు పిల్లలైతే డ్రైవర్ పక్కన కూర్చున్నారు. కొందరు ఆటో పక్కనుండే రాడ్‌మీద కూర్చున్నారు. అంతంత బరువైన బ్యాగులతో, అంతమంది పిల్లలతో కిక్కిరిసిపోయిన ఆటో మా అమ్మాయి వాళ్ళ ఇంటిముందు నుండి వేగంగా వెళ్ళిపోయింది. స్కూలు చేరే ముందు ఆటో వాడు ఇంకెంత మంది పిల్లల్ని ఆ ఆటోలో కుక్కుతాడో... ఇంకెన్ని బ్యాగుల్ని ఆటోకు వేలాడదీస్తాడో ఊహించుకుంటే భయమేసింది. చిన్నపిల్లల్ని గాడిద మోతలాంటి బరువైన పుస్తకాలతో స్కూళ్ళకు పంపించొద్దని ప్రభుత్వమే చట్టం కూడా చేసింది. అయినా చిన్న పిల్లలకీ గాడిధ మోత తప్పడం లేదు. అన్ని పుస్తకాలెందుకని తల్లులతో చెప్పినా, టీచర్లతో చెప్పినా ప్రయోజనం లేదు.. ప్రపంచం వేగంగా మారిపోతున్నదంటారు. కాంపిటీషన్‌లో నిలవాలంటే చిన్నప్పట్నించే అనేక విషయాలను పిల్లలకు చెప్పక తప్పదంటారు. ఇంత నాలెడ్జిని చిన్నపిల్లలు జీర్ణం చేసుకోగలరా అన్నది వాళ్ళకవసరం లేదు. ఇంత వేగానికి, ఇంత పోటీకి తట్టుకోలేని పిల్లలు మానసికంగా ఎంత కృంగిపోతున్నారో, వీళ్ళకవసరంలేదు.. ఎంతమంది పిల్లలు మానసిక రోగులుగా మారిపోతున్నారో... ఎంతమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారో వీళ్ళు పట్టించుకోరు.. పిల్లల బర్త్‌డేలను మాత్రం గ్రాండ్‌గా చెయ్యాలి. ఆ ఒక్కరోజు వాళ్ళను ఆనందంగా ఉంచాలి.. కానీ సంవత్సరమంతా వాళ్ళను చదువు పేరుతో, కాంపిటీషన్ పేరుతో వేగం పేరుతో పట్టి పీడిస్తుండాలి. ఇదేం న్యాయం.?

★

ఆర్ట్ గ్యాలరీ

(1)

(2)



చదువు నేర్చిన గాడిద

రాజుగారు ఓసారి మంత్రులు, సామంతులతో సభ ఏర్పాటు చేశారు. ముందుగా పరిపాలనకు సంబంధించిన విషయాలను చర్చించారు. ఆ తర్వాత ఆ మాటలూ, ఈ మాటలూ చెప్పుకుంటుండగా గాడిద సంభాషణ వచ్చింది. అప్పుడు రాజుగారు 'ఎవరైనా గాడిదతో చదివించగలరా?' అనడిగారు. సభలో వున్న వారంతా తమ వల్లకాదన్నారు. కాని నసీరుద్దీన్ లేచి తాను చదివిస్తానన్నాడు. కాకపోతే మూడు మాసాల గడువు కావాలన్నాడు.

రాజుగారితో సహా అందరూ నసీరుద్దీన్‌ను ఆశ్చర్యంగాను, వింతగానూ చూశారు. నసీరుద్దీన్ అవేమీ పట్టించుకోకుండా రాజుగారు ఏర్పాటు చేసిన గాడిదను, దాని దాణాను తీసుకుని ఎంచక్కా ఇంటికెళ్లిపోయాడు. మూడు మాసాలు గడిచిపోయాయి. రాజుగారు సభ ఏర్పాటు చేశారు. రాజుగారితోసహా అంతా ఎంతో ఆతృతగా గాడిద చదవడాన్ని ఎప్పుడు చూద్దామా! అని ఎదురు చూడసాగారు. నసీరుద్దీన్ దర్జాగా తన గాడిదను సభలోకి తీసుకొచ్చాడు. దానిముందు బల్లమీద ఒక పుస్తకం పెట్టాడు. గాడిద ఎంతో ఆసక్తిగా, త్వరత్వరగా పేజీలు తిప్పి పుస్తకమంతా చదివేసింది. సభికులంతా మొహాలు చూసుకున్నారు. 'ఆహా! గాడిద చూడండి ఎంత చక్కగా పుస్తకం చదివిందో. దానికి శిక్షణనిచ్చిన నసీరుద్దీన్ చాలా గొప్పవాడు' అనుకుంటూ వెళ్లిపోయారు.

రాజుగారు మాత్రం అందరూ వెళ్లిపోయాక నసీరుద్దీన్‌ను పిల్చి 'గాడిదేంటి? పేజీలు తిప్పుతూ పుస్తకం చదవడమేంటి? ఏం చేశావు దాన్ని?' అనడిగారు. దానికి నసీరుద్దీన్ 'ఏం లేదు మహా ప్రభూ! దానికి ఈ మూడు మాసాలుగా కడుపు మాడ్చాను. ఆ పుస్తకంలో ఒక్కొక్క పేజీలో ఒక్కొక్క మెతుకు అంటించాను. ఇన్ని రోజులుగా సరైన ఆహారంలేక ... ఆ గాడిద కంటికి కనిపించిన ఒక్కొక్క మెతుకునే పేజీలన్నీ తిప్పుతూ ఏరుకుతింది' అన్నాడు. విషయం తెలిసిన రాజుగారు నసీరుద్దీన్‌ను మెచ్చుకోకుండా వుండలేకపోయారు.

ఇంటింటా దీపావళి

లో... చిచ్చర పిడుగులూ...

'ఇదేంట్రా బాబూ... ఇలా సంబోధిస్తున్నారు?' అనుకుంటున్నారా!

యకోకండి మరి. చురుగ్గా కాస్త అల్లరిగా ండే పిల్లలను అలాగాక ఇంకెలా యస్తారు? చదువూ, ఆటపాటల్లో చురుగ్గా ండే పిల్లల అల్లరినే పెద్దలు భరిస్తారు. 'సీమ ాకాయ్... చిచ్చుబుడ్డి...' అని ముద్దుగా తారు.

దీపావళి శుభాకాంక్షలు

చిచ్చుబుడ్లు... సీమటపా యలు అనగానే మీ చేతులు జిల తుతున్నాయా? - ఎప్పుడెప్పుడు అవి ద్దామా! అని. అంతొద్దు బాబూ. రోజూ రేపూ ఆ పనే చేస్తారుగా!

రోజు నరకచతుర్థి. రేపు దీపావళి ామరి. దీపావళి పేరెత్తగానే అంత సమా! అబ్బో... మరి ఆ పండుగ గురించి కథొకటి చెపుతా వింటారా!

పూర్వం నరకారాయుడు అనే రాజు ఒకడు ఉండేవాడు. అతడు ా మంది రాజుల్లాగే ప్రజలను పీడించేవాడు. మిగతావారు పన్నుల పేర లను పీడిస్తే, ఇతగాడు తనకు ఏం నచ్చకపోయినా మూర్ఖంగా ంచేవాడన్నమాట. అందుకే ప్రజలు ఇతడిని నర'కాసురుడు అనేవారు. రుడు అంటే రాక్షసుడని అర్థం.

ఈ రాజు పెట్టే బాధల్ని ప్రజలు శ్రీకృష్ణుడికి చెప్పుకున్నారు. ఈయన పక్క దేశపు రాజు. ఇక ఈయన నరకాసురుడిని చంపుతానని బయలు దేరాడు. 'నేనూ వస్తా పదమని వాళ్లావిడ సత్య కూడా బయలు దేరింది. 'నువ్వెందుకోయ్... నీకేం యుద్ధం రాదు. పైగా మహిళవి' అన్నాడతడు. 'ఆడదాన్నని అలుసు చేయకు పద' అని బయలుదేరిందామె.

వీళ్లూ, నరకారాయుడు ఎదురెదురు పడ్డారు. అప్పుడు తుపాకుల్లేవు కాబట్టి బాణాలేసి కొట్టుకున్నారు. శ్రీకృష్ణుడికి దెబ్బతగిలి స్పృహ తప్పాడు. వెంటనే సత్య బాణం వేసి నరకారాయుడిని చంపేసింది.

పీడకుడైన రాజు చనిపోగానే ప్రజలంతా ఆనందంతో సత్య, శ్రీకృష్ణులను చుట్టుముట్టారు. ఆనందంగా చిచ్చుబుడ్లు వెలిగించారు. టపాసులు పేల్చారు. ఆ మోతలకు శ్రీకృష్ణుడికి మెలకువ వచ్చింది. 'చూశావా ఆడదాన్నని అలుసు చేశావు... ఇకనైనా ఆడదాన్ని తక్కువగా అంచనా వేయకు. నేర్చితే మహిళ అన్నిటా ప్రావీణ్యురాలే. గొప్పదే' అంది సత్య శ్రీకృష్ణుడి వైపు చూస్తూ. అప్పుడు కృష్ణుడు 'నీ శక్తేమిటో పరీక్షిద్దామని దెబ్బ తగిలినట్టు నటించానోయ్' అన్నాడు జోకేస్తున్నట్టు నవ్వుతూ...

హలో సీమటపాకాయలూ... చదివారు కదా కథ. శక్తి సామర్థ్యాలు మగపిల్లలకైనా ఆడపిల్లలకైనా ఒకేలా వుంటాయి. అయితే వాటిని పొందే విధంగా, ప్రదర్శించే విధంగా వారిని పెంచాలి. ప్రోత్సహించాలి. మరి మీరంతా హెచ్చు తగ్గుల్లేకుండా ఉంటారు కదూ! అలా ఉంటేనే ఇంటింటా దీపావళి.

ఓకే... హ్యాపీ దీపావళి.

- టివైకె

రుక్మిణి

జక్కులోడికి ఎలుకలంటే యమలావు భయం! చుంచెలుకలంటే మరీ! చిన్న ఎలకపిల్ల కనపడ్డా ఎగిరి గంతులేస్తాడాయె! అట్లాంటివి ఆరంగుళాల చుంచు కిచ... కిచలాడుతూ మీసాలు రిక్కరిస్తూ... సన్నని కోరపండ్లు బైటపెట్టి ఇకిలించడంతో వాడు పెడబొబ్బలు పెట్టి కుక్కిమంచం మీదికెక్కాడు. అది ఓ అడుగు ముందుకు జరగడంతో హడలి పోయి మంచం మీద నుండి గుమ్మం దాకా గెంతి లోపలికి రాబోతున్న భార్యను గట్టిగా పట్టుకున్నాడు.

"చాలు సడసం... వదులు.. అవతల అంట్లపనంతా అట్లానే వుంది" చిరుబురులాడి ఆవిడ చీదరించుకుంది.

"అహ... అదికాదే... అటుచూడు... అదే... గా ఎలక... ఎంత ధైర్యం... ఆ... దీని పొగరుకునా... లే... లే"! జక్కులోడు ఆవిడ చేతిలోనుండి చీపురు లాక్కుని భీకరంగా ఘీంకరించాడు. అదింకా కోరపండ్లు బయటకు పెట్టి కీచుకీచుమని అరిచింది.

"లెవ్వే... లే... నువ్వడ్డంలే దీన్సంగతి చూసుకోవాలె! ఇవ్వాళ వీని అంతం చూస్త! వార్నీ... లెవ్వే... నీ... ఎలకకునా...!" జక్కులోడు ఆ గెంతులో బట్టల మూటను తన్నడంతో అవన్నీ చెల్లా చెదరైపోయినాయి. మరో తాపుకు మూలనున్న మంచినీళ్ళ కుండ భళ్ళున బద్దలు కావడంతో వాడి భార్య శాపనార్థాలకు తగులుకుంది.

"బంగారంలాంటి కుండ... నీ కాలు నల్లవడ... దాన్ని తంతివేందయ్యా... ఓర్నాయనో... ఇదేం చిందులాట.. గదేం పోయేకాలం... నీళ్ళతోని ఇల్లంతా అలుకుడాయె..."

అయితే జక్కులోడు మాత్రం 'శ్శరబ... శరభ" అని చిట్టెలుక మీద దారుణమైన యుద్ధం ప్రకటించి చిందులూ... గెంతులూ మాత్రం మానలేదు. వాని పెళ్లానికంతా చికాకెక్కువై బుర్రంతా తిరిగి పోయినట్లయింది.

"యసె... ముత్యాలమ్మ పట్టినట్లు ఆ గెంతుడేంది? సోద్యం.. ఎవరైనా చూస్తే పిచ్చి దిగదీస్సిందనుకుంటారు.. ఆగు...ఆ..."

అవుడు జక్కులోడు పెడబొబ్బలు పెట్టి మరో పల్లవి అందుకున్నాడు – "అసలు నువ్వొదలవే... వదులు... వదలమంటే వదలవు గద... దీన్ని కైమా కింద కొట్టి కాకులకూ... గద్దలకూ... అరె... అరె... నన్ను కాసంత వదలమంటే..."

చోద్యంగా వాడి భార్య ముక్కుమీద వేలేసుకుంది. జక్కులోడు పందిరి గుంజలా బిగదీసుకుపోయి చేతులో చీపురుకట్టతో... నోరుమాత్రం బార్లా తెరిచి అట్లా కేకలు పెడుతున్నాడు – ఆవిడకు వళ్ళు మండి చిర్రెత్తుకొచ్చింది –

"సాలు సంబడం... ఎవర్ని నువు వదలమనేది? అసలు నిన్ను పట్టుకుని పగలదీసిందెవరట? అసలు నిన్ను నేను ముట్టుకున్నానా.. నువ్వే ఎగరబడితివి... బాగుంది.."

"అరె... జరంత నన్ను వదలవే... వదలమంటే"!

"ఎవుడో నీకు నువ్వే వదిలించుకుని ఎగురుతున్నవాయె! నేనొదలడమేందీ"?

"వదలవే!" ఆర్తనాదం చేశాడు జక్కులోడు –

"వదిల్నా... వదిలేసిన!" కసికసిగా అంది భార్య – జక్కులోడు నిరుత్తరుడై బిక్కజచ్చి ఎలక కదలడంతో దడాల్న భార్య వెనక్కి దూకాడు.

"సంబడం... అవతల పని"–ఆవిడ వాడి చేతిలో నుండి చీపురు జర్రున లాక్కుని చుంచెలుకను ఫెడా... ఫెడీమని రెండు పీకులు పీకింది – మరింక అది పత్తా లేదు – జక్కులోడు మిడిగుడ్లేసుకుని భార్యవంక మిర్రిమిర్రి చూస్తూ కుక్కిమంచంలో కూలబడినాడు గదా... అంతలో బజార్లో సందడీ... కోలాహలం వినిపించగానే నిటారైపోయాడు.

"సస్యశ్యామల యాత్ర... మీకోసం... రైతన్నలారా... మీ భవిష్యత్ కోసం.. పల్లె పల్లెనా పాదయాత్ర..." గందరగోళంగా వినిపించడంతో జక్కులోడు తువాలందుకుని వీధిలోకి గెంతాడు.

* * *

రావి చెట్టు చప్టా మీద నుండి వెంకునాయుడు గారు ధాటిగా దవడలు కిందికీ మీదికీ కదిలిస్తూ ప్రజలకు రకరకాల మాటలు చెప్పేస్తున్నాడు – ఓ మూలన యాద్గిరి బీడీ వెలిగించి వింటూ నిలబడ్డాడు.

"సస్యశ్యామల యాత్ర ద్వారా ఆంధ్ర దేశానికి సాగునీరు, మంచినీరు అందజేయడానికి మీ ముందుకు వస్తున్నాం – గత పాలకులు పట్టించుకోలేదు – వట్టిపోయిన రైతుల భూములు వారికి పట్టలేదు – క్రిష్ణా గోదావరి నదులు మనకు తల్లులు – ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయటం లేదు – మరి ఆందోళన చేయడానికే మీ మద్దతు కూడగట్టడానికే ఈ 'సస్యశ్యామల యాత్ర' ఇక మీరాలోచించడానికి వీల్లేదు – అందరం ఆ కృష్ణా గోదావరులను అనుసంధానం చేసి పెద్ద భారీ ప్రాజెక్టులు నిర్మిస్తే వృథాగా 700 టిఎంసిల నీరు సముద్రం పాలుగాకుండా మనకు దక్కుతుంది.

నాయుడుగారు ఉద్రేకంలో కింది నుండి పైదాకా గజగజా వూగిపోవడంతో చప్టా మీద మిగతా నాయకులు జడుసుకుని దూరంగా జరిగారు.

"వీండ్లని ప్రాజెక్టులు కట్టొద్దని అడ్డం పడి నడుం పట్టుబట్టి ఆపిన వెధవలు ఎవ్వుడ్రా" జక్కులోడు బిత్తరపోతూ అన్నాడు.

"సస్యశ్యామలం... కృష్ణా గోదావరుల సంగమం... అటు దేవాదుల... ఇచ్చంపల్లి పోల్కంపల్లి... పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి మీరందరూ ఒత్తిడి తేవాలె! ప్రైవేటు పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నారు..."

జనవంతా గందరగోళంలో వడి చెవులు కొరుక్కుని చుట్టలంటించుకున్నారు – "పెండింగులు... దండిగ నీళ్ళు... వీళ్ళ ముచ్చట్లు..." జనాలు తలో రకంగా తేరుకునేంతలో చప్టా మీద పచ్చబాబుగారు తగులుకున్నాడు.

"అసలు మన రైతులకు సాగునీరెందుకు దొరకడం లేదు – ఈ భయంకరమైన కరువుకు కారణం మాకు తెలిసింది. అటు గంగా, కావేరి నదులను ఏకం చేసి భారీ ప్రణాళికతో... భారీ పెట్టుబడులతో ప్రాజెక్టులు కడితే మంచిదని తెలియజేసుకుంటున్నాను. కేంద్రం మీద మీరు తిరగబడి ఒత్తిడి తేవాలె! గత ప్రభుత్వ నాయకులను నిలదీసి గంగా కావేరి నదులను వెంటనే కలిపి పారేస్తే ఈ నీటి వీడ విరగడవుతుంది.

జనంలో ఇంకా కలకలం చెలరేగి ఎవడికి వాడు సందు జూసుకుని మూర్ఛలోకి జారే ప్రయత్నంలో పడిపోయినారు.

"గోదావరీ... కృష్ణా... గంగా... కావేరీ యమునలను ఏకం చేయొద్దని బాబుగారికడ్డంపడి నడుం పట్టుకుని...!" జక్కులోడు రుసరుసలాడేంతలో ఓ మూల నుండి మల్లేశు గాండ్రించాడు.

యొహోంగుహో... మిసిసిపీలను కూడా ప్రైవేటు రంగంలో కలిపి పార నూకి భారీ ప్రాజెక్టు కడితే ఇంగ ఎవడికీ... ఎక్కడా నీటి కరువన్న మాట వుండనే వుండదు...!"

అందరూ గుడ్లూ.... చెవులూ అప్పగించారు! ★

మరో ధృవతార తెరమరుగు

ఎం.డి.హసన్ షరీఫ్

అంతర్జాతీయ క్రికెట్ నుండి మరో ధృవతార తెరమరుగు అయింది. ప్రపంచ క్రికెట్‌ను శాసిస్తున్న ఆస్ట్రేలియా జట్టుకు గత 12 సంవత్సరాలుగా సేవలందించిన మార్క్ వా అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. అయితే దేశానికి ఎన్నో సంవత్సరాలు సేవలందించిన ఈ క్రికెట్ యోధుడు చివరికి కన్నీటితో వీడ్కోలు పలకడం క్రికెట్ అభిమానులను కలిచివేసింది. తన బ్యాటింగ్ ద్వారా దేశానికి ఎన్నోసార్లు కీర్తి ప్రతిష్టలు అందించిన మార్క్‌వాను చివరికి ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు యాషెస్ సిరీస్‌కు ఎంపికచేయకుండా గెంటివేసినంత పనిచేసింది. దీంతో కలత చెందిన మార్క్ రిటైర్‌మెంట్ ప్రకటించాడు. క్రికెట్‌లో ప్రతిభకే పట్టం కడ్తారనే విషయం ఈ ఘటనతో మరోసారి నిరూపితమైంది. మార్క్‌వా ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ఎన్నిసేవలందించినా, ఎన్నిసార్లు జట్టును ఒంటిచేత్తో గెలిపించినా అది గతంగానే మారింది. అది చరిత్ర పుటల్లో నిక్షిప్తమై ఉంటుందే తప్ప వరుసగా విఫలమవు తున్నప్పటికీ ఆ రికార్డుల ఆధారంగా జట్టులో కొనసాగిం చడం దేశ శ్రేయస్సుకు క్షేమకరం కాదని బోర్డు నిరూపించింది. ఈ విషయంలో ఆసీస్ క్రికెట్ బోర్డు (ఎసిబి)ను భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు (బిసిసిఐ) ఆదర్శంగా తీసుకోవాలి.

ప్రపంచ ఉత్తమ ఐదుగురు బ్యాట్స్‌మెన్లలో మార్క్ వా ఒకడు. తొలి టెస్ట్‌లోనే సెంచరీ చేయడం ద్వారా అతను జట్టులోకి సంచలనాత్మకంగా ప్రవేశించాడు. దినదినాభివృద్ధి చెందుతూ ఆసీస్ జట్టుకు అతను డిపెండబుల్ బ్యాట్స్‌మన్‌గా నిలబడ్డాడు. అతను బ్యాటింగ్‌కు దిగినప్పుడు జట్టు ఏ పరిస్థితిలో ఉన్నా కలత చెందకుండా పరుగుల వరద సృష్టించేవాడు. అతను కట్స్, డ్రైవ్స్, పుల్స్, హుక్స్, స్వీప్ ఒక్కటేమిటి సమయోచితంగా అన్ని షాట్లు కొట్టడంలో దిట్ట. అతను బంతిని బ్యాట్‌తో అలవోకగా లిఫ్ట్ చేస్తాడు. అతని ఫుట్‌వర్క్ పర్ఫెక్ట్‌గా ఉంటుంది. ఫీల్డర్ల మధ్య గ్యాప్ చూసి బంతిని తరలించడంలో అతనికి మరెవరూ సాటిరారు. అతని ఫుట్‌వర్క్ అద్భుతం. సరైన టైమింగ్ ఎంచుకోవడంలో దిట్ట. ఫీల్డర్లు ఏ స్థానాల్లో నిలబడినప్పటికీ వారి మధ్య నుండి సరైన గ్యాప్ ఎంచుకుంటాడు. దీంతో అతను ప్రపంచ ఉత్తమ ఐదుగురు బ్యాట్స్‌మెన్‌లో ఒకడిగా ఖ్యాతి గడించాడు. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో వెంటవెంటనే మూడు సెంచరీలు చేసిన తొలి బ్యాట్స్‌మన్ మార్క్‌వా. ఇతని తర్వాత ఆ రికార్డును వివ్ రిచర్డ్స్ (వెస్టిండీస్), రమీజ్ రాజా (పాకిస్తాన్) సమం చేశారు.

ఓపెనర్‌గా...

సాధారణంగా మిడిలార్డర్ బ్యాట్స్‌మన్‌గా ప్రఖ్యాతి గాంచిన మార్క్ వా ఓపెనర్ అవతారం కూడా ఎత్తాడు. ఆడమ్ గిల్‌క్రిస్ట్‌తో కలిసి అతను వన్డేల్లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ ప్రారంభించాడు. వన్డేల్లో అతనికి ఈ స్థానం చాలా ఇష్టమైనది. దీంతో లెఫ్ట్ హ్యాండ్ (గిల్‌క్రిస్ట్), రైట్ హ్యాండ్ (మార్క్ వా)ల కాంబినేషన్ పరుగుల వరద సృష్టించి ప్రత్యర్థి గుండెల్లో రైళ్లు పరుగెత్తించేది. మార్క్‌వా వికెట్లు కాపాడే బాధ్యత నెత్తినేసుకోగా, గిల్‌క్రిస్ట్ స్కోరుబోర్డును పరుగెత్తించే బాధ్యత తీసుకునేవాడు. 1999 ప్రపంచకప్‌లో వీరి కాంబినేషన్ వల్లే ఆసీస్ ప్రపంచకప్ గెలుచుకోగలిగింది.

స్టీవాతో....

37 ఏళ్ల మార్క్ వా ఆస్ట్రేలియా టెస్ట్ జట్టు కెప్టెన్ స్టీవ్ వాకు కవల సోదరుడు. ఇరువురికీ నాలుగు నిముషాలు మాత్రమే తేడా. స్టీవ్ వా కంటే మార్క్‌వా నాలుగు నిముషాల చిన్నవాడు. అయితే వీరు కవల సోదరుల్లా కనిపించరు. మార్క్‌వా కంటే స్టీవ్‌వా ఐదు సంవత్సరాలు ముందుగా క్రికెట్‌లో అడుగిడాడు. ఇరువురూ కలిసి అంతర్జాతీయ క్రికెట్‌లో ఆస్ట్రేలియా జట్టుకు 12 సంవత్సరాలు ప్రాతినిధ్యం వహించారు. 1996 ప్రపంచకప్‌లో ఇరువురూ మూడో వికెట్‌కు 207 పరుగులు జోడించి (కెన్యా జట్టుపై) కొత్త ప్రపంచకప్ రికార్డు నెలకొల్పారు. వీరు గార్డెన్ గ్రీనిడ్జ్, లారీ గోమ్స్ (195 పరుగులు)ల రికార్డును అధిగమించారు. మార్క్‌వా కంటే పెద్దవాడైన స్టీవ్‌వా శారీరకంగా బలమైనవాడు. ప్రపంచ ఉత్తమ బ్యాట్స్‌మెన్‌లో స్టీవ్‌వా 151 పాయింట్లతో రెండో స్థానంలో నిలవగా, మార్క్‌వా 128 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. స్టీవ్‌వా 9,734 పరుగులతో అత్యధిక పరుగులు చేసిన మూడో బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. మార్క్‌వా 8,029 పరుగులతో 11వ స్థానంలో ఉన్నాడు. ప్రపంచంలో అత్యధిక క్యాచ్‌లు పట్టిన రికార్డు మార్క్‌వా పేరున ఉంది. టెస్టుల్లో స్టీవ్ వా 28 సెంచరీలు చేయగా, మార్క్‌వా 20 సెంచరీలు చేశాడు.

ఫిక్సింగ్ నీలినీడలు...

ప్రపంచ ప్రముఖ క్రికెటర్లను వెంటాడిన మ్యాచ్ ఫిక్సింగ్ నీలినీడలు మార్క్‌వానూ వీడలేదు. భారత్‌లో ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు పర్యటన సందర్భంగా మార్క్‌వాను కలిశానని భారత బుక్‌మేకర్ గుప్తా పోలీసుల ఇంటరాగేషన్‌లో తెలిపాడు. తనకు మార్క్‌వాను మనోజ్ ప్రభాకర్ పరిచయం చేశాడని గుప్తా అన్నాడు. దీంతో అప్పుడే మార్క్‌వాపై వేటుపడుతుందని అందరూ భావించారు. దీనిపై ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు విచారణ కూడా చేపట్టింది. కానీ ఆరోపణలకు సంబంధించిన సరైన ఆధారాలు లభించకపోవడంతో మార్క్‌వాను నిర్దోషిగా ప్రకటించారు. అయితే 1993లో శ్రీలంక పర్యటన సందర్భంగా బుక్‌మేకర్‌ను కలిసి పిచ్ పరిస్థితిని వివరించాడనే ఆరోపణపై అతను జరిమానా కట్టాడు. శ్రీలంకలో ఆసీస్ జట్టు పర్యటించినప్పుడు భారత బుకీని తనతో పాటు షేన్‌వార్నే కలిశాడని మార్క్‌వా ఆసీస్ క్రికెట్ బోర్డు ముందు 1998లో ఒప్పుకున్నాడు. విచారణను రహస్యంగా నిర్వహించిన అసీస్ బోర్డు మార్క్‌వా, షేన్‌వార్నేలకు జరిమానా విధించి వివాదాన్ని అంతటితో ముగించింది. ★

పూర్తి పేరు : మార్క్ ఎడ్వర్డ్ వా

తల్లిదండ్రులు : రాడ్జర్, బెవెర్లీ

నిక్‌నేమ్ : జూనియర్ (మార్క్ వా తన కవల సోదరుడు స్టీవ్ వా కంటే నాలుగు నిముషాలు చిన్న)

పుట్టిన తేదీ : 2 జూన్ 1965

పుట్టిన స్థలం : ఆస్ట్రేలియాలోని సెంటర్‌బరీ ఆసుపత్రి

వన్డేల్లో ప్రవేశం : 11 డిసెంబర్ 1988వ సంవత్సరంలో (అడిలైడ్‌లో పాకిస్తాన్‌పై)

టెస్టుల్లో ప్రవేశం: 25 జనవరి 1990 (అడిలైడ్‌లో ఇంగ్లండ్‌పై) (తొలిటెస్ట్‌లోనే 138 పరుగులు చేశాడు)

ఆడిన జట్లు : ఆస్ట్రేలియా, న్యూ సౌత్‌వేల్స్, ఎసెక్స్, సెంటర్‌బరీ–బ్యాంక్స్‌టౌన్



బ్యాటింగ్ స్టయిల్ : కుడిచేతి బ్యాట్స్‌మన్

బౌలింగ్ స్టయిల్ : రైట్ ఆర్మ్ ఆఫ్ బ్రేక్

వన్డేల్లో బ్యాటింగ్ ఆర్డర్ : ఆరో నెంబర్ బ్యాట్స్‌మన్

జిలుకర శ్రీనివాస్

అరెరె! నేనింత చిన్నవాడిలా ఎప్పుడయ్యాను!? తెల్ల అంగీ, నీలం రంగు ప్యాంటు వేసుకున్న ఆ పిల్లాడు నేనేనా? వాడి కాళ్ళకు బూట్లు! అవును. నేనే! నా వీపు మీద స్కూలు బాగు బరువుగా ఉంది. మా హెడ్మాస్టర్ ఉపేంద్రరావుసార్ ముందు గర్వంగా నిలబడ్డాను! ఇంకోసారి మా బాపునేమైనా అంటే..." ఏదో కోపంగా అంటున్నాను.

''బావా! బావా!'' ఎవరో గట్టిగా పిలుస్తున్నారు. నా ముసుగు లాగి గ్లాసెడు నీళ్ళు గుమ్మరించినంత పన్జేసింది మా ఆవిడ. లేచి కూచోక తప్పింది కాదు. ఎదురుగా నా ప్రియమైన నాగిని. నవ్వుతూ కన్పించింది. నన్ను నేను చూసుకున్నా. పాతికేళ్ళు దాటిన శరీరం బెడ్ మీద కూలబడి కన్పించింది. నేను స్కూలుకెళ్ళే పిల్లాడ్ని కాదన్నమాట!

ఛ! అదంతా కలన్నమాట. లోపలే గొణుక్కున్నా.

"కాలేజీ టైం అయింది. ఇలా నువ్వు పదింటి దాకా నిద్రపోతే పిల్లలకి పాఠాలు చెప్పినట్టే" నామీద ప్రేమ, వెటకారం రెండూ కలగలిసిన గొంతుతో అంది నాగిని.

"చాల్లే అందమైన కల పాడు చేసి..." మళ్ళీ కళ్ళు మూసే ప్రయత్నం చేశా. "మీరు మంచం దిగుతారా లేదా?" కాస్త కరుగ్గా అంది. కొంచెం భయమేసింది. తప్పదన్నట్టుగా దిగాను.

త్వరత్వరగా తయారై నా లెక్చరర్ డ్యూటీకి బయల్దేరబోతున్నా!

"మై డియర్ పార్టనర్..." పుస్తకాలు చేత్తో పట్టుకుంటూ పిల్చా.

"చెప్పేది తెలుగు సాహిత్యం. మాట్లాడేది ఆ ఇంగ్లీషు..."

ఏంటన్నట్టుగా దగ్గరగా వచ్చింది.

"ఎంకీ...!" ఆర్ద్రంగా అన్నా

"ఆమెవరు?" కించిత్ కోపంగా చూసింది.

"నువ్వేనోయ్! నండూరి సుబ్బారావు 'ఎంకి'వి" భుజం మీద చేయివేసి దగ్గరగా లాక్కున్నా.



"ఎంకీ లేదు పెంకీ లేదు. మీ వేషాలకిది టైం కాదు. వెళ్ళండి నేనూ ఆఫీసుక్కెళ్ళాలి" నన్ను దూరంగా నెట్టేస్తూ అంది.

"ఛీ! నువ్వీ మధ్య ఆ కంప్యూటర్ మీద పని చేసి చేసి ఏ సరసమూ తెలీని యంత్రానివవుతున్నావు" చిరుబురులాడుతూ ఇంట్లోంచి అడుగు బయటపెట్టాను.

"ఇదిగో! ఈ రోజు ఫస్టు తారీఖు. జీతం డబ్బులు మర్చిపోయేరు" "ఆఆఁ..." ఈ మనిషి మరీ డబ్బు మనిషిలా తయారవుతోంది. లోపలనుకున్నా గాని పైకి అనే ధైర్యం లేకపోయింది.

☆ ☆ ☆

ఎనిమిది గంటలకు ఇల్లు చేరుకున్నాను. రెండు చేతుల్లో నాలుగు బట్టల సంచులు. నాగిని కోసమే చూస్తోంది. లేటయినందుకు కోప్పడ్తుందని భయంగా ఉంది. నవ్వు మొహం పెట్టి సంచులు ఆమె చేతికిచ్చా.

"ఏంటిబావా! మళ్ళీ బట్టలు తీసుకున్నావా? నీకేమైనా పిచ్చా!? ప్రతినెలా నాలుగు జతలు కొనడమెందుకు?" కోపంగా అంది. మా ఆవిణ్ణి లాగి కుర్చీలో కూచుండబెట్టాను. నేను తన కాళ్ళ దగ్గిర కూచొని తల ఆమె కాళ్ళకు ఆన్చి గోముగా ఆ కళ్ళలోకి చూశా. తను నా జుట్టులోకి వేళ్ళు జొనిపి ఏంటని కళ్ళెగరేసింది. రెణ్ణిమిషాలు అలా చూస్తూ ఉండిపోయా!

"బావా! నీ వరసేమీ నచ్చలేదు"

"ఏ వరస?"

"ఎందుకిలా ప్రతినెలా బట్టలు కొంటావు? ఇప్పటికే నేనేమీ మాట్లాడలేదు. బీరువా నిండా బట్టలున్నాయి. నేనేమీ మాట్లాడలేదు.

మళ్ళీ తనే అంది "ఎందుకిలా డబ్బు తగలేయటం"

కిచెన్‌లో ఏదో మాడిపోతున్న వాసన గొడ్తుంది.

"లేలే! కూరమాడిపోతుంది" అంటూ నన్ను వదిలించుకొని కిచెన్‌లోకి పరిగెత్తింది.

మా ఇద్దరిదీ లవ్ మారేజ్. నా కోసం తన వాళ్లని ఎదిరించి వచ్చేసింది. ఏడేళ్లు ప్రేమించుకొని, గత సంవత్సరం నాకు లెక్చరర్ పోస్టు రావడం తోటే పెళ్ళి చేసుకున్నాం. నాకు తమ్ముణ్ణి చదివించే బాధ్యత తప్ప పెద్ద బాధల్లేవు. అమ్మా తమ్ముడు ఒకేచోట ఉంటారు.

మాది ఒంటరి కాపురం కావటంతో మాలో మేమే పోట్లాడుకుంటాం. అలకలు, కిలకిలలూ. మాదో అల్లరి ప్రపంచం. ఆనంద ప్రపంచం.

భోజనం చేస్తూ నాగిని ఏమీ మాట్లాడ్డం లేదు. ఎప్పుడూ గలగలా నవ్వుతూ నన్నేడిపిస్తూ భోం చేస్తుంది. ఇప్పుడు సీరియస్‌గా తింటుంది. నాకు నవ్వొచ్చింది.

"మాట్లాడితే తక్కువ తింటాననా?"

నా వైపు చిరచిరా చూసింది. ఆ చూపులు చూసిందంటే నాకేదో మూడిందన్న మాటే. 'ఏంసంగతి' అన్నట్టుగా చూశాను.

తను చేయి కడిగి లేచింది. తనకి కోపం వచ్చిందన్నది అర్థమైంది. కారణమేంటో అర్థం కావట్లేదు. నేనూ చేయి కడిగి తన పక్కన చేరాను.

తను లేచి నా పుస్తకాల షెల్ఫ్‌లోంచి బుచ్చిబాబు 'చివరకి మిగిలేది' తీసుకొని బెడ్‌మీదికి చేరింది. నాకు నవ్వొచ్చింది. నేనూ రేపు పిల్లలకి చెప్పే పాఠం మీది నోట్సు తయారు చేసుకుందామని కూచున్నాను. అర్థగంట నా నోట్సు రాసుకున్నాను. కాని నా మనసంతా తన మీదనే ఉంది.

తలెత్తి తన వైపు చూశా. తను తన నవ్వు కళ్ళతో నన్నే చూస్తోంది. దేవతలు నవ్వినట్టుగా నవ్వింది. నాలో మోహం ప్రేమ అన్నీ నిద్రలేచాయి. ఇప్పటిదాకా చిరుబురులాడిన మనిషి ఇప్పుడు నిర్మలమైన నవ్వుతో ఆహ్వానిస్తోంది.

తన పక్కన చేరాను.

"బావా! నా దగ్గర నువ్వేదీ దాచవు కదూ...!" అంది తిరుగుతున్న ఫ్యానును చూస్తూ.

"ఊఁ..." చిన్న పిల్లాడిలా అన్నాను.

"రోజుకో డ్రెస్సు వేసుకున్నా, రెణ్ణెల్లు వేసుకునే బట్టలున్నాయి. అయినా నువ్వు బట్టలు కొంటూనే ఉంటావు. ఏదో బలమైన కారణం ఉంటే తప్ప నువ్వలా చేయవు. నాతో చెప్పగూడనిదా అది?" వాత్సల్యం గుండెనిండా నింపుకున్న దానిలా అడిగింది.

అవును తాను ఎన్నో నెలలుగా తెలుసుకుందామని ప్రయత్నించినా చెప్పలేదు. ఇంత

దయగా ప్రేమగా అడుగుతుంటే చెప్పకుండా ఎలా ఉండగలను? పసిపిల్లాడు తల్లి ఒడిలో పడుకొని తన కబుర్లన్నీ చెప్పినట్టు నాగిని ఒళ్ళో నేను నా జ్ఞాపకాన్ని విప్పుకున్నాను.

"నాగినీ! నేనంతా చెప్పాక నువ్వెలా స్పందిస్తావో తెలీదు. నా మనస్తత్వాన్ని విశ్లేషించేందుకు ఫ్రాయిడ్ యూంగ్‌లు ఏమైనా సరిపోతారేమో చూడు. నువ్వూ ఇంగ్లీషు సాహిత్యం చదువుతావుగా. నాలాంటి కథ ఎక్కడైనా చదివావేమో చెప్పు.

నీకెప్పుడో నా కుటుంబం గురించి చెప్పాను కదూ. మాది ఉమ్మడి కుటుంబం. మేమూ, మా చిన్నాన్న పిల్లలం, వచ్చీపోయే వాళ్ళంతా కలిసి పదిహేను మందిమిపైనే ఉండేవాళ్ళం. నా చిన్నతనమంతా ఆకలి, పేదరికం పీడించేవి. ఆకలేసేది. మా నాయనమ్మ గట్కలో నీళ్ళు, కారం, ఉప్పు కలిపి తలా గ్లాసు ఇచ్చేది. సరైన గుడ్డలు ఒంటిమీద ఉండేవి కావు. రెండో తరగతి వరకూ నాకు ఒక్కటి. రెండు జతలే ఉండేవి. మా ఇంట్లో అందరి పరిస్థితీ అంతే! ముడ్డిమీద చినిగిన లాగులతో, గుండీలు తెగిన అంగీకి పిన్నీసులు పెట్టుకొని ఒట్టికాళ్ళతో బడికెళ్ళేవాణ్ణి. నేను బైండ్లోళ్ళ పిల్లగాణ్ణని మా సార్లు నన్ను మూల కూచోబెట్టే వాళ్ళు. శుద్ధరోళ్ళ పిల్లలు మంచి గుడ్డలేసుకొని దర్జాగా వచ్చే వాళ్ళు. వాళ్ళు నా అంగీ, లాగు చూసి వెక్కిరించే వాళ్ళు. నాకేడ్పొచ్చేది. మా బాపుతో చెప్పి నాకు కొత్త బట్టలు కావాలని ఏడ్చేవాణ్ణి. ఎప్పుడో పండగకో, ఏదైనా సంబరానికో బట్టలు తీసుకునేవాడు. అవీ నాసిరకంవి. నెల రెణ్ణెల్లకి చినిగిపోయేవి. మా నాయనమ్మ తిడుతూ ఉండేది. "నీ పిర్రలకు కత్తులున్నాయిరా! బట్టలు ఉట్టిగనే చినుగుతయ్". అని క్లాసులో నన్ను దూరంగా కూచోబెట్టినా మార్కుల్లో నన్ను అందుకోవడానికి చాలా దూరంలో ఉండేవాళ్ళు.

నాగినీ! నువ్వెప్పుడైనా అన్నం లేక ఏడ్చావా?" అడిగాను. "ఊహూఁ" అని తల అడ్డంగా తలూపింది.

"నీ ఒంటిమీద చిరిగిన బట్టలేసుకున్నావా చిన్నప్పుడైనా?"

"లేదు. మాకు అంత పేదరికం లేదుగా" మా ఇద్దరి మధ్యా రెణ్ణిమిషాలు నిశ్శబ్దం. తను నా చుట్టూ చేతులేసి ఆపావేం? అన్నట్టుగా చూసింది.

నేను ఏడో తరగతికొచ్చేటప్పటికి గాని నాకు బాధలు పూర్తిగా తెలిసిరాలేదు. మా ఊరి నుంచి ముత్తారం ఐదు కిలోమీటర్లు. బస్సుండేది కాదు. నడిచివెళ్ళి వచ్చే వాళ్ళం. మా స్కూలు అక్కడే ఉంది. కాళ్ళకు చెప్పులుండేవి కాదు. లాగు వెనుక చినిగి ఉండేది. నా ఫ్రెండ్స్ నా అంగీ లేపి "లైట్లు లైట్లు" అని నవ్వేవారు. నాకేడ్పొచ్చినా నవ్వుతూ వాళ్ళని తిట్టేవాణ్ణి. మా అన్నలేసుకునే అంగీలు వేసుకునేవాణ్ణి. అవి చాలా పెద్దగా ఉండేవి. కాని స్కూలు డ్రెస్సు ఉండేది మాకు. నాకు యూనిఫాం కుటివ్వమని నాన్నని అడిగే వాణ్ణి. పాపం ఆయన బిక్క మొహం పెట్టి ఇదిగో అదిగో అనేవాడు."

"నువ్వే రంగు స్కూలు డ్రెస్సు వేసుకునే దానివి!" అడిగాను.

"యాష్ కలర్ స్కర్టు. వైట్ కలర్ బ్లౌజు." మూసుకొని వున్న కళ్ళతో చెప్పింది.

"మాది బ్లూపాంట్. వైట్ షర్ట్. నేను క్లాసు ఫస్ట్ స్టూడెంట్‌ని. పాటలు పాడేవాణ్ణి. నా మీద సార్లకీ, ఫ్రెండ్స్‌కి చాలా ప్రేమ ఉండేది. క్లాసులో దూరంగా కూచోపెట్టే పద్ధతి ఆగిపోయింది. రోజూ ప్రేయర్ ముగిశాక యూనిఫాం వేసుకురాని వాళ్ళని పిఇటి సార్ చేతి కర్రతో కొట్టే వారు. నన్ను కొంచెం నెమ్మదిగా కొట్టేవారు. అలా సంవత్సరం దెబ్బలు తిన్నా"

"సంవత్సరం పాటు దెబ్బలు తిన్నావా?" దుఃఖం నిండిన గొంతుతో అర్థోక్తిగా అడిగింది.

"ఆఁ.. నేను స్కూలు ఫస్టు వచ్చాను. నాకు అప్పుడు" మాజిక్ చేయడం ఎలా" అనే బుక్ ప్రైజ్‌గా ఇచ్చారు. నాన్నకి చూపిస్తే సంతోషించారు. నీకు తెల్సా! నాకు ఇంగ్లీష్ నేర్పింది మా నాన్నే."

"మీ నాన్నకి ఇంగ్లీషు వచ్చా?"

"రాదు. ఐదు వరకు చదివాడు. లెక్కలు బాగా చేసేవాడు. బొమ్మలు గీసేవాడు. 'ముప్పై రోజుల్లో ఇంగ్లీషు' పుస్తకం తెచ్చి దాన్ని బట్టి ఇంగ్లీషు గుణితాలు, పదాలు నేర్పాడు. నెల రోజుల్లోనే పాఠం చదవటం నేర్పించాడు. చదవటం రాకపోతే మా అన్నల్ని బాగా కొట్టేవాడు.

"నిన్నెప్పుడైనా మీ నాన్న కొట్టాడా?" అడిగాను.

"ఎప్పుడైనా ఒకసారి... అల్లరి బాగా చేసినప్పుడు" చెప్పింది. కానీ నన్నెప్పుడూ కొట్టలేదు. తాను చనిపోయేవరకు. నేనెంత పెద్ద తప్పు చేసినా నా మీద బోల్డంత ప్రేమ. ఆయన్ని మా ఊళ్ళో అందరూ గౌరవించే వాళ్ళు. ఆయన్ని తిట్టగా నేనెప్పుడూ చూళ్ళేదు.

అలాంటిది ఓసారి... ఎనిమిది చదువుతు న్నానప్పుడు. మా హెడ్మాస్టర్ పేరు ఉపేంద్రరావు. నా మీద అభిమానం ఉండేది. స్కూలు డ్రెస్సు లేదని పిఇటి నన్ను ఆయన దగ్గరకు పంపించారు.

"గత సంవత్సర కాలంగా నువ్వు స్కూలు డ్రెస్సు వేసుకురావట్లేదట. నిజమా?" హెడ్మాస్టర్.

అవునని తలూపాను "రేపు నువ్వు మీ నాన్నని తీస్కొని రాకపోతే పేరు తీసేస్తా"నన్నాడు.

మర్నాడు ఏడ్చి గోల చేసి మా నాన్నని స్కూలుకి తీసుకొచ్చా. తను నాతో నడిచొస్తుంటే ఎంత ధైర్యంగా ఉండేదనుకున్నావు. నాన్న చేయిపట్టుకొని తాను చెప్పే కబుర్లు వింటూ స్కూలుకు చేరుకున్నా. ఆయన భుజం మీద చిరిగిన అంగీ కనిపించకుండా టవల్ కప్పుకున్నాడు. టవల్ జారిపోకుండా సర్దుకుంటున్నాడు. చిరిగిన బట్టలో ఆయన అక్కడికి రావడానికి పడ్డ ఇబ్బంది నాకిప్పటికీ గుర్తే.

"నాగినీ! ఎవరైనా మీ నాన్నను తిడితే నీకెలా ఉంటది." "కోపం వచ్చేస్తుంటుంది" చెప్పింది.

"నాకేడ్పొచ్చింది. కోపమొచ్చింది."

మా నాన్న హెడ్మాస్టర్‌కి నమస్కారం చేసి కూచున్నాడు. హెడ్మాస్టర్ "వీడు బాగా చదువుతాడు. కాని వీడికి సంవత్సరం నుండి స్కూలు డ్రెస్సు లేదు."

"అవునుసార్! వాడు అడుగుతూనే ఉన్నాడు" అపరాధిలా చెప్పాడు నాన్న. "అది కాదయ్యా! ఎన్నో ఖర్చు పెడ్తారు. పిల్లవాడికి స్కూలు డ్రెస్సు పట్టించరా!? అసలేమనుకుంటున్నారు?" కోపంగా అరిచాడు.

"అదికాదండి...." నాన్నేదో చెప్పబోయాడు.

"ఏది కాదండి. ఇంత వయసొచ్చింది. పెద్దమనిషివి. బుద్ధిలేదూ నీకు?"

నాన్న ముఖం కమిలిపోయింది. తలవాల్చాడు. నాకు అది చూసి ఏడ్పొచ్చింది. సార్ మీద కోపమొచ్చింది.

ఒక్కసారిగా బోరుమని ఏడ్చేశాను. మా నాన్న భుజం మీద టవల్ లాగి చిరిగిన అంగీ చూపించాను మా సార్‌కి. "సార్! మా నాన్న బట్టలు చూడండి. ఇంకొక్కమాట అంటే ఊర్కోను. నాన్నా... ఈస్కూల్లో చదవను. అసలు బడికే పోను... దా పోదాం! సార్ నేను క్లాసు ఫస్ట్. చదువుకోవడానికి స్కూలు డ్రెస్సే అవసరం లేదు. మా నాన్నని తిడ్తావా... నీ..." కోపమూ ఏడ్పూ రెండు కల్సి అరుస్తున్నా.

సార్! నోటమాట రాక చూస్తుండి పోయారు. మా నాన్న నన్ను దగ్గరకు తీసుకొని తువ్వాలుతో మొహం తుడిచాడు. నేనేడుస్తూనే ఉన్నాను.

సార్ తేరుకొని "సరే... నీ ఇష్టమైనప్పుడు కుట్టించుకుందువుగాని ఊర్కో" అన్నాడు.

నా మొహం నిండా కన్నీళ్ళు. నా మొహాన్ని తాకుతూ వున్న తన పెదాలకు కన్నీళ్ళు ఉప్పగా తాకుంటాయి. నాగిని చప్పున కళ్ళు తెరిచి నన్ను చూసింది. "బావా! ఛ! అలా పిల్లాడిలా? ఊర్కో" అనునయించింది. నేనింకా ఏడుస్తూనే ఉన్నా.

"పిచ్చోడా! ఎందుకమ్మా అలా ఏడుస్తావు.." నన్ను లాలనగా ఓదార్చింది. నాలో నాన్న తాలూకు జ్ఞాపకాలు నన్ను కుదిపేస్తున్నాయి.

"సరే! ఏడ్వు. బాగా ఏడ్వు. ఇంకోసారి ఏడ్వడానికి నీలో నీళ్ళు మిగలకుండా ఏడ్వు" నా వీపు మీద చేత్తో రాస్తూ అంది.

"ఇంకా చెప్పు. నీలో నాకిన్నాళ్ళు చెప్పకుండా దాచుకున్న సున్నితమైన విషయాలన్నీ చెప్పు. నాగ్గాక ఇంకెవరికి చెప్తావు! ఎవరిముందేడుస్తావు?" నా నుదురు ముద్దాడింది. నాలో దుఃఖం ఆగింది. మళ్ళీ చెప్పటం మొదలు పెట్టా.

"టెన్త్ పూర్తయింది. నన్ను హన్మకొండలో ఐటిఐ చేర్పించారు. దానిమీద నాకిష్టం ఉండేది కాదు. నాన్నకు ఏదో నమ్మకం నాకు త్వరగా ఉద్యోగం వస్తుందని. వరంగల్ గోవిందరాజుల పేట నుండి హన్మకొండకు రోజూ నడిచే వాణ్ణి. బస్సుకు డబ్బులుండేవి కావు. మా అన్నల పాతబట్టలే ఇంకా వాడుతున్నా.

సిటీలో ఎటు చూసినా రంగురంగుల బట్టల షాపులు కనిపించేవి. బట్టల బజారు నుంచి వస్తుంటే అందమైన డ్రెస్సులు కొనుక్కోవాలనిపించేది. వేసుకోవాలనిపించేది.

వెనుక చిరిగిన ప్యాంటు వెక్కిరించేది. దాన్ని కనిపించకుండా మా అన్నలది పొడుగాటి షర్టు వేసుకునే వాణ్ణి. ఐటిఐలో క్లాసు మెట్లు ముందు ఒంగి పని చేయాలంటే భయంగా ఉండేది. బట్టలు లేనందుకు ఈ జీవితమంటేనే అసహ్యం వేసేది. రోజూ పది కిలోమీటర్లు నడిచి అలిసిపోయే వాణ్ణి. తిండి కూడా సరైంది దొరికేది కాదు. మా అత్తమ్మ ఎప్పుడూ గొణిగేది. తన సొమ్మంతా తింటున్నానని.

ఉమ్మడి కుటుంబంలో గొడవలు చాలా కాలంగా జరుగుతున్నాయి. గొడవల వల్ల అప్పటికే నాన్నకి రెండుసార్లు హైబిపి వచ్చింది. పెరాలసిస్ కూడా వచ్చింది. తర్వాత ట్రీట్‌మెంట్‌తో కాస్త నయమైంది.

ఆర్నెళ్ళ తర్వాత ఉగాది పండక్కి ఇంటికొచ్చాను. పండగకైనా బట్టలు కుట్టిస్తారనే ఆశ ఉండేది. నాన్న ఆ విషయమే ప్రస్తావించలేదు. ఇంత దరిద్రం మాకెందుకుండేదో ఆ వయసులో తెలిసేది కాదు. ఒక రాత్రంతా బట్టలు కావాలని తెగ ఏడ్చాను. "తర్వాత చూద్దాం లేరా!" అనేవాడు.

'అ.. అన్నీ తప్పించుకునే మాటలు.' "అదికాదు బిడ్డా! ఏడిస్తే ఓడిపోయినట్టురా" అనేవాడు. ఆయన నాకెప్పుడూ ఓటమిని నేర్పలేదు. అలా ప్రతిసారీ నేనేడ్చినప్పుడల్లా అనేవాడు. దాంతో వెంటనే నా ఏడుపు ఆగిపోయేది.

మళ్ళీ ఆయన అదే మాట అనేటప్పటికి కోపం వచ్చింది. ఎలా వచ్చిందో అంత పెద్దమాట నాకింతవరకూ తెలీదు. అనకూడని మాట అన్నానని తర్వాత తెలిసింది.

"ఏమన్నావు" నాగిని అడిగింది.

(మిగతా 23వ పేజీలో)

ఎన్నికల కోణంలో ఏ.పి. చరిత్ర

1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. 13 శాతం ప్రజలు మాత్రమే ఓటర్లుగా ఎన్నికైన రాజ్యాంగ సభే అయినా, భారత ప్రజలు వయోజన ఓటింగ్ పొందారు. 1952 నుండి ఈనాటి వరకు వివిధ ఎన్నికలలో ప్రతి శాసనసభా స్థానంలో వివిధ ప్రత్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాల సంకలనం కొమ్మినేని శ్రీనివాసరావు రాసిన "ఏభైఏళ్ళ రాజకీయ విశ్లేషణ" ఈ పుస్తకం, వివిధ శాసనసభా స్థానాలలో పోటీ చేసిన పార్టీలు, అభ్యర్థులు, వారి వారి బంధుత్వాలు, శక్తి సామర్థ్యాలు ప్రతి శాసనసభకు వివరంగా ఇచ్చారు.

రాజకీయ విశ్లేషణగా 'తెలుగు తీర్పు - పరిచయం' అనే శీర్షికతో మూడు పేజీల ఉపోద్ఘాతం వుంది.

వీటిని పరిశీలించే ముందు శ్రీ శ్రీనివాసరావు కృషిని అభినందించాలి. ప్రతి శాసనసభా స్థానానికి ఉప ఎన్నికలతో సహా జరిగిన ఎన్నికలు, విజయం పొందిన ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన వారికి వచ్చిన ఓట్ల వివరాలు 1952 నుండి 1999 ఎన్నికల వరకు ఇచ్చారు. అంతేగాదు ఆయా నియోజకవర్గాలలో గెలిచిన అభ్యర్థుల మధ్య బంధుత్వాలను, వివిధ అభ్యర్థులు వివిధ ఎన్నికలలో వేరువేరు నియోజకవర్గాల నుండిపోటీ చేసి గెలిచిన వివరాలను కూడా ఇచ్చారు.

తెలుగుదేశంలో పార్లమెంటరీ రాజకీయాల దృష్టితో మాత్రమే అయినా విశ్లేషణ చేసేందుకు కావలసిన వివరాలు నిధిలా దొరుకుతాయి ఇందులో. ఒక సోర్స్ బుక్‌గా ఎంతో ఉపయోగకరం. అయితే పోటీ చేసిన అందరు అభ్యర్థుల వివరాలు ఇచ్చి వుంటే మరింత ఉపయుక్తంగా వుండేది.

ఇందులో ఇచ్చి వున్న వివరాలతోనే ఎన్నో రాజకీయ విశ్లేషణలకు అవకాశం వుంది. కాని రచయిత అలాంటి ప్రయత్నం చేయలేదు. పరిచయంగా రాసిన వివరణ సైతం పైపైనే సాగింది. సక్రమ విశ్లేషణ అని కూడా అనలేము. ఉదాహరణకు "ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం కూడా బలమైన రెండు రాజకీయ పార్టీల మధ్య హోరాహోరీగా పోరాడినా 1983 నుంచి రెండుపార్టీల వ్యవస్థకు శ్రీకారం చుట్టినట్లయింది" అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం ఇరుపక్షాలు వర్గ ప్రాతిపదికన ఏర్పడినవి. 1983 తరువాత ఒకే చీర చినిగి రెండు కొంగులు అయ్యాయి అందువల్ల రెంటికి గుణంలో, తత్ఫలితంగా కార్యాచరణలో కూడా తేడా వుంది. పరిచయం రాజకీయ విశ్లేషణకు ఉద్దేశింపబడితే, ఈ తేడాను పాఠకుల దృష్టికి తేవడం అవసరం కాదా?

కాంగ్రెస్ పట్ల ప్రజలలో ఏవగింపు పెరిగిన తరుణంలో ప్రఖ్యాత సినీనటుడు ఎన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి సంచలనం సృష్టించారు. 1983 సాధారణ ఎన్నికలలో ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం అఖండ విజయం సాధించింది' అని రాయడం లోతైన విశ్లేషణ అవుతుందా? కాంగ్రెస్ పట్ల ప్రజలలో ఏవగింపు ఎప్పుడూ వుంది. 1972లో తప్ప ఏనాడూ కాంగ్రెస్ పోలైన ఓట్లలో మెజారిటీ ఓట్లు రాలేదు. అయినా 1983లోనే అది అధికారం కోల్పోయింది. ఇందుకు మూలం 1980లలో జరిగిన రైతాంగ పోరాటం అసంతృప్తికి నిర్దిష్టమైన కోర్కెలు, పోరాట రూపాలను కల్పించి అనేక విజయాలు సాధించింది. అఖిల పక్ష కమిటీ రాజకీయ వేదిక కాలేకపోయింది. పోరాటపు నిర్మాణం తెలుగుదేశానికి తోడ్పడింది. దానికితోడు అప్పటివరకు చెల్లాచెదురుగా ఎదిరించే వారికి ఒక వేదిక దొరికింది. ఈ పుస్తకంలో ఇచ్చిన వివరాలను మాత్రమే పరిశీలించినా, 79 స్థానాలలో పోటీ చేసిన టి.డి.పి. అభ్యర్థులు శాసనసభ ఎన్నికలకు పాతకాపులే. ఇతర స్థాయి ఎన్నికలలో పాల్గొనడం ద్వారా రాజకీయానికి పాత సర్దారులను కూడా (ఇందులో దాని వివరాలు లేవు) కలుపుకుంటే దాదాపు సగం మంది చాలా పాత రాజకీయ కేళీవిలాసులే. అంతేకాదు ఈ లెక్కలు మాత్రమే పరిశీలించినా అనేక నియోజకవర్గాలలో టి.డి.పి. రెండవ పార్టీగా కూడా రాలేదు. అలాగే ఆత్మగౌరవం నినాదం తెలుగు దేశం అఖండ విజయానికి కారణమనే వ్యాఖ్య సముచితం కాదు. ఎందువల్లనంటే ఆ ఎన్నికల్లో ఇరుపక్షాలూ బియ్యం ధరపైనే పోటీ పడి వాగ్దానాలు చేశారు. కిలో బియ్యం రెండు రూపాయలని రామారావు వాగ్దానం చేస్తే రు. 1.90లకే అని విజయభాస్కరరెడ్డి పోటీ నినాదం ఇచ్చారు. ఆ విధంగా ధరల సమస్య ఆ ఎన్నికల్లో కీలకంగా మారింది.



తెలుగు తీర్పు
1952-2002
ఏభైఏళ్ళ రాజకీయ విశ్లేషణ
రచన : కొమ్మినేని శ్రీనివాసరావు;
ధర : రు. 200/-; **కాపీలకు :**
ప్రజాశక్తి బుక్‌హౌస్, విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

ఇలా రాజకీయా మార్పులకు, సామాజిక కారణాలు, కనీసం నేరుగా కంటికి కనపడే వాటినైనా విశ్లేషించే శాస్త్రీయ విశ్లేషణా పద్ధతులలో ప్రాథమిక అంశాలనైనా ఉపయోగించుకునే ప్రయత్నమైనా చేయకపోవడం ఆశ్చర్యకరం.

"వామపక్షాలు చీలికలకు గురై బలహీనపడ్డాయి" అన్నారు. ఈ చీలిక దేశవ్యాప్తం. అంతా కలిసి వున్న రోజుల్లో కేరళ ప్రభుత్వమే ఏర్పడింది. సి.పి.ఐ.(ఎం) ఏర్పాటు తరువాత, అంటే చీలిక తర్వాత పశ్చిమ బెంగాల్, త్రిపురలూ దానికి కలిశాయి. కమ్యూనిస్టు ఉద్యమ బలం బలహీనలతలకు కొలతలు వేరు. కేవలం ఎన్నికల అంకెల దృష్ట్యా చూచినా చీలికలు 'నిర్ణయాత్మకం' కావని తెలడం లేదా.

శాసనసభ ఎన్నికల పర్వంలో "1955, 1983లలో జరిగిన ఎన్నికల రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పాయి." "1955లో కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రలో గెలవగలిగి వున్నట్లయితే రాష్ట్ర రాజకీయం మరో రీతిలో సాగి వుండేది" అని రాశారు. 1955, 1983లలో అధికారంలోకి వచ్చిన పార్టీలు వేరు. వాటి స్వభావం వేరు కాదు. "1955లో పార్టీ గెలిచివుంటే రాజకీయం మరో రీతిలో సాగి వుండేది" అనే మాటే దాని స్వభావమే భిన్నంగా వుండేది అని స్పష్టమవుతోంది.

1952లో మద్రాస్ రాష్ట్రంలో ప్రతిపక్ష సంఘటన అధికారంలోకి రాకుండా చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ గవర్నర్ పదవిని దుర్వినియోగం చేసింది. 1953లో కేవలం అధికార వ్యామోహంతో ప్రకాశం పంతులు గారు కాంగ్రెస్ మద్దతుతో ముఖ్యమంత్రి అయినారు. ఇది 'తెలివిగా పావులు కదిపిన కాంగ్రెస్' వ్యూహం' అంటారు రచయిత. అధికారంలో కొనసాగేందుకు మరొకపార్టీ అధికారంలో అడుగు పెట్టకుండా చేసేందుకు కాంగ్రెస్ ప్రారంభించే రాజ్యాంగ దుర్వినియోగం, రాజ్యాంగేతర విధానాలు, సూత్రరహితమైన పొత్తులకు మద్రాస్, ఆంధ్ర రాష్ట్రాలు ప్రయోగశాలలైనాయి.

1952లో గవర్నర్‌పదవి దుర్వినియోగం, వందల సార్లు రాజ్యాంగంలోని 356 నిబంధన దుర్వినియోగానికి నాంది. 1984 ఆగస్టులో రాంలాల్ ద్రోహం మరొక ఘట్టం. ప్రతిపక్షంలో బూర్జువా పార్టీలకు వుండే అధికార వ్యామోహం ప్రకాశం పంతులుగారి ముఖ్యమంత్రిత్వంతో ప్రారంభమైంది. కేరళలో థానుపిల్లె, బెంగాల్‌లో పిసిసేన్, కేంద్రంలో చరణ్‌సింగ్‌లను తన రాజకీయావసరాలకు వాడుకోవడమే కాదు, అలాంటి శక్తివంతులకు రాజకీయ మంగళం పాడింది కాంగ్రెస్. కాంగ్రెస్ గుత్తాధిపత్యం బద్దలైన తర్వాతే 1984లో రాంలాల్ దుర్మార్గాన్ని ఆంధ్ర ప్రజలు మొదటి సారి తిప్పికొట్టగలిగినారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమం జయప్రదమైంది.

"1952లో వచ్చిన ఫలితాలు కమ్యూనిస్టులలో అధిక విశ్వాసం కలిగించాయి. ఇక తమదే అధికారం అని వారు భావించారు. అదే సమయంలో కమ్యూనిస్టు పార్టీని దెబ్బ తీయడానికి కాంగ్రెస్ నాయకత్వం అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి కె.ఎం.పి.పి., కె.ఎల్.పి.లతో జట్టుకట్టి యునైటెడ్ కాంగ్రెస్‌గా రంగంలో దిగడంతో కమ్యూనిస్టు పార్టీ దారుణంగా దెబ్బతింది. ఈ సారి ఓటమి కమ్యూనిస్టుల వంతయింది." అని రాశారు రచయిత. ఇదీ రాజకీయాలను ఆషామాషీగా విశ్లేషించిన మరొక ఉదాహరణ. 1955 ఎన్నికల ఫలితాలు కేవలం ఇరుపక్షాలు వేసిన రాజకీయ ఎత్తుగడల ఫలాఫలాలుగా చిత్రించడం చాలా మామూలు విషయంగా మారింది.

"తమదే అధికారమని వారు భావించారు" అనడంలో అలాంటి భావానికి పునాది లేదనే ధ్వని వుంది. కాని ఆ ఎన్నికలను లోతుగా విశ్లేషిస్తే 1952లో 20.09 శాతం ఓట్లు తెచ్చుకున్న కమ్యూనిస్టు పార్టీ 1955లో 30.82 శాతం ఓట్లు తెచ్చుకుంది. అంటే 50 శాతం పైగా ప్రజాభిమానం పొందింది. మూడు సంవత్సరాల పార్లమెంటరీ ప్రతిపక్ష కార్యకలాపాలతో ఇంతటి ప్రజాభిమానం పొందిన చరిత్ర మరొకటి వుందా? కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) మాత్రమే తిరిగి అలాంటి ప్రజాభిమానం బెంగాల్‌లో, ప్రభుత్వంలో వర్గపోరాట విధానాలు అనుసరించి పునరావృతం చేయగలిగింది. సీట్ల విషయం కూడా అంతే. 1952లో కాంగ్రెస్ కెఎంపిపి, కెఎల్‌సీలకు కలిపి 75 రాగా, 1955లో146 స్థానాలు వచ్చాయి. రెండు ఎన్నికల మధ్య 56 శాసనసభా స్థానాలు పెరిగాయి. అవీ కలిపితే నికరంగా ఈ కూటమి 15 స్థానాలు మాత్రమే పొందగలిగింది. ఆనాడున్న కమ్యూనిస్టు వ్యతిరేకతతో కాంగ్రెస్ వర్గ సంఘటనకు నాయకత్వం వహించగలిగింది. 1955 ఎన్నికలు దేశంలో పార్లమెంటరీ రంగంలో దేశం అనుభవంలోకి వచ్చిన తీవ్రమైన వర్గపోరాటం. ఆనాటి ప్రచార సాహిత్యం పరిశీలించిన వారెవరికైనా అది అర్థమవుతుంది. అధికారం కోసం "ఓటర్లను బందిలిదొడ్లో" బంధించే హీన రాజకీయ సంస్కృతికి ఆ ఎన్నికలే నాంది.

రాజకీయ విశ్లేషణలో మరొక అంశం కొన్ని జిల్లాల్లో కొన్ని కుటుంబాలు ఎన్నికలలో "శాశ్వత" స్థానం సంపాదించుకున్నాయి. అలాంటి చోట్ల ఫలితాలను రాజకీయపార్టీలు కాక ఈ కుటుంబాల సహచర్యం నిర్ణయిస్తున్న స్థితి. అలాంటి కుటుంబాలకు అటువంటి కీలకపాత్రకు పునాది ఏమిటి?

1983లో ఒంటి చేత్తో గెలిచిన తెలుగుదేశం ఒకసారి ఓడింది. తుదకు బి.జె.పి. ప్రాపకంలోకి పోయినా, ఓటర్ల సంఖ్య పెరిగినా 1994-99ల మధ్య దాని మెజారిటీలు అత్యధిక స్థానాల్లో పడిపోయింది. పెరిగిన చోట ఓటర్ల పెరుగుదలకు మించలేదు. 3 వేల ఓట్ల తేడాతో దాదాపు 40 స్థానాలు గెలుచుకొని గట్టెక్కింది. "అభివృద్ధి"కి చంద్రబాబు పాలన మంచిదని ఓటర్లు అనుకుంటే ఈ పరిణామం ఎందుకు ఏర్పడింది ?

ఇవీ ఇలాంటివి అనేక ప్రశ్నలకు సమాధానాల పట్ల జిజ్ఞాసను రేపే అంశాలు పరిమితమనుకుంటున్న ఈ వివరాల్లోనే వుంది. ఆసక్తి వుంటే పది పి. హెచ్.డి.లకు అవకాశం వుంది.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ఎన్నికల కోణం నుంచి చూచేందుకు ఉపయుక్తమైన ఈ పుస్తకం ప్రతి రాజకీయాలలో ఆసక్తి వున్న వారి లైబ్రరీలో వుండదగింది.

- శ్రీహరి

ఇక సుప్రీంకోర్టు తేల్చవలసిన సమస్య ఒక్కటే ఉంది. సులేఖ ఆస్తివాటాను కొనేందుకు ఆమె సోదరుడు పార్థసారథికి చట్టం అనుమతిస్తున్నదా, లేదా అనే అంశాన్ని సుప్రీంకోర్టు తేల్చాలి. ఈ సందర్భంగా కోర్టు అనేక చట్టాలను పరిశీలించింది. మహిళల హక్కులను వివరించింది.

కుటుంబ ఆస్తి విభజన చట్టం (పార్టీషన్ యాక్ట్) లోని సెక్షన్ 4(1) ప్రకారం ఉమ్మడి కుటుంబంలోని వాటాదారుడు తనకు వచ్చిన భాగాన్ని అమ్మదలుచుకుంటే-అతడు తన వాటాను ఇతర వ్యక్తులకు అన్యాక్రాంతం చేసిన తర్వాత కూడా – ఆ భాగాన్ని ఉమ్మడి కుటుంబంలోని వ్యక్తి కొనవచ్చు. సెక్షన్ 4(2) ప్రకారం ఒకవేళ ఉమ్మడి కుటుంబంలోని ఇద్దరు, ముగ్గురు సభ్యులు కలిసి ఆ వాటాను కొందామని ముందుకు వస్తే వారందరికీ కొనే హక్కులు కల్పిస్తూ కోర్టు తగిన ఉత్తర్వులు ఇవ్వాలి. కొన్ని షరతుల మేరకు ఈ హక్కు లభిస్తుంది. ఆ షరతులు ఏవంటే -1.నివాస భవనం ఉమ్మడికుటుంబానికి చెందినదై ఉండాలి. 2.అపరిచిత వ్యక్తికి అందులో ఒక భాగాన్ని ఇచ్చి ఉండాలి. 3. ఉమ్మడి ఆస్తిలోని వాటాను పొందిన పరాయి వ్యక్తి నివాస భవనం, లేక ఉమ్మడి ఆస్తిని విభజించాలని కోరుతూ కేసు దాఖలు చేసి ఉండాలి. 4. అపరిచిత వ్యక్తికి బదిలీ అయిన వాటాను కొనటానికి ఉమ్మడి ఇంటిలోని ఒక భాగస్వామి సిద్ధంగా ఉండాలి.

ఈ కేసులో సులేఖకు పెళ్ళి జరిగింది. ఆ తర్వాత కూడా ఆమె ఉమ్మడి కుటుంబంలో సభ్యురాలుగా ఉంటుందా? లేక ఆమె పరాయి వ్యక్తి అయి పోతుందా? ఆమెకు తన సోదరి వాటాను కొనుక్కునే హక్కు ఉంటుందా? ఈ న్యాయసూత్రం పరిష్కారం కావాలి.

ఆస్తి విభజన చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం నివాస భవనాన్ని విభాగాలు చేసి ముక్కలు చేయకుండా కాపాడాలి. ఒక ఇంటిని అలాగే కాపాడాలనేది ప్రధాన ధ్యేయం. ఆడపిల్ల అత్తింటికి వెళ్ళిపోయినా అప్పుడప్పుడు పుట్టింటికి వచ్చి తల్లిదండ్రులు, సోదరులతో కలిసి ఉమ్మడి ఇంటిలో నివసిస్తుంది. ఈ కారణంగా ఆమెకు ఆ ఇంటిపై నివాసపు హక్కులు కొనసాగుతూనే ఉంటాయి.

ఒకవేళ ఎవరైనా అపరిచిత వ్యక్తి ఉమ్మడి భవంతిలోని ఒక భాగాన్ని కొనుగోలు చేస్తే అతనికి ఆ ఇంటిలో భాగం పంచుకుని అందులో నివసించే హక్కు ఉండదు. ఆ వాటాకు ధర చెల్లించి ఇంటిని ముక్కలు కాకుండా కాపాడుకునే హక్కు మిగిలిన కుటుంబ సభ్యులకు ఉంటుంది. ఒకే ఇంటిలో పరాయి వ్యక్తులతో కలిసి జీవించటం కుటుంబ సభ్యులకు కష్టమవుతుందని ఈ నిబంధన పెట్టారు.

హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 23 ప్రకారం తల్లిదండ్రులకు చెందిన ఇంటిలో మగ పిల్లలతో పాటు, కూతుళ్ళకు సైతం నివసించే హక్కు ఉంటుంది. అయితే మగపిల్లలు ఆస్తిని పంచుకున్నప్పుడు మాత్రమే కూతుళ్ళు తమ వాటా పొందుతారు. అవివాహితలు, భర్తలను పోగొట్టుకున్న వారు, భర్తలు వదిలేసిన, భర్తల నుంచి వేరైన వారు తమ తల్లిదండ్రుల ఇంటిలో నివసించే హక్కు కలిగి ఉంటారు. తండ్రి ఇల్లు ఆమెకూ ఇల్లే.

ఆస్తి మార్పిడి చట్టంలోని సెక్షన్ 44 ప్రకారం ఉమ్మడి ఇంటిలో భాగస్వాములైన వారి నుంచి ఎవరైనా ఇంటిలో కొంత భాగాన్ని కొనుగోలు చేస్తే వారికి ఆ ఇంటిని విభజించి వాటా పొందే హక్కు ఉంటుంది. అంతే తప్ప, ఉమ్మడి కుటుంబ సభ్యులతో పాటు అదే ఇంటిలో నివసించే హక్కు మాత్రం ఉండదు.

ఈ కేసులో ఇంటి యజమానికి వారసులు – అతని కొడుకు, ముగ్గురు మహిళా వారసులు, తల్లి తన వాటాను ఇద్దరు కూతుళ్ళకు బదిలీ చేసింది. వారికి ఆ తర్వాత పెళ్ళిళ్ళు జరిగాయి. ఆ ఇద్దరూ ఇంటిలో తమ భాగాలను పంచి ఇవ్వాలని కోరారు. కింది కోర్టు ప్రాథమిక తీర్పు ఇచ్చాక, కొడుకు తన సోదరి వాటాను కొనుక్కునే హక్కు ఉండాలని కోరాడు. కూతుళ్ళకు ఆ ఇంటిలో నివసించే హక్కు ఉన్నా, తమ భాగాలను ఇతరులకు విక్రయించే హక్కు ఉండదు. వారు తమ వాటాలను అమ్మదలుచుకుంటే ముందుగా సోదరుడికే విక్రయించాలి. ఇరు పక్షాలకు సమ్మతమైన ధరకు విక్రయం జరగాలి. నివాస భవనాన్ని ముక్కలు చేయకుండా కాపాడేందుకే ఇలాంటి తీర్పు చెప్పనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ ఏడాది జులై 9న ఈ తీర్పు వెలువడింది. ★

బట్టలు

(19వ పేజీ తరువాయి)

"బట్టలు కూడా పట్టించలేని వాళ్లు మమ్మల్ని ఎందుకు కన్నారు?" రోషంగా అన్నాను.

నాన్నకు కత్తివేటు పడ్డట్టైంది. ముఖం పాలిపోయింది. నేనలా మాట్లాడ్తానని ఆయన ఊహించలేదు. వెంటనే నేను చేసిన తప్పు గుర్తించా. సారీ చెప్తామనుకున్నా. కాని నా తప్పుకు అది సరిపోదని నాలోనేనే సిగ్గుపడ్డా. ఆ రాత్రంతా నిద్రపట్టింది కాదు. మర్నాడు హన్మకొండకు వచ్చా.

"నెలరోజులకి నాన్న లెటర్ రాశాడు. ఆయన నాకెప్పుడూ లెటర్ రాయలేదు. అదే మొదటి లెటర్. అదే చివరి లెటర్." నా కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"దాన్లో ఏం రాశాడు" పిల్లాణ్ణి పొదివి పట్టుకొని అడిగినట్టుగా అంది.

"ఈసారి కూడా పెసలు సరిగా పండలేదు. పెట్టుబడులు కూడా రాలేదు. అన్నీ అప్పుకే కట్టాను. అందరూ క్షేమంగానే ఉన్నారు. 'నేనూ క్షేమంగానే ఉన్నాను.'

నీకు ఈసారి కూడా బట్టలు పట్టించలేకపోతున్నందుకు చాలా బాధగా ఉందిరా! ఏమీ అనుకోకు" అని రాశాడు. ఆ మాటలు నన్ను చిత్రవధ చేశాయి నాగినీ. నాకు బట్టలు పట్టించలేకపోయినందుకు ఆయనెంత బాధపడ్డారో ఊహించుకుంటే ఏడ్పొస్తుంది. ఎంత వెధవని. ఆయన్ని గాయపర్చాను. ఇంట్లో ఆర్థిక సమస్య లెక్కువైనాయి. నేమీ చేయలేకపోతున్నాననే దిగులుతో ఆయన వేశపడే వాడట. ఆయనకు హైబిపి వచ్చి మెదడు రాలు చిట్లిపోయాయి. వరంగల్ గాంధీ హాస్పిటల్‌కు తీసుకొచ్చారు. మంచం మీద ఉండి నాపేరే కలవరిస్తున్నారు ఐటిఐకి మనిషిని పంపించారు.

ఏడ్పుతో అచేతనమైన శరీరంతో నాన్న దగ్గరికి వచ్చాను. నన్ను చూసి అమ్మ, తమ్ముడు, చుట్టాలు అందరూ గొల్లున ఏడ్చారు.

హాస్పిటల్ మంచం మీద ఆయన చివరి శ్వాసతో ఉన్నాడు. నేనొచ్చానని నాన్న చెవి దగ్గర గట్టిగా చెప్పారు. నా పేరు వినగానే ఆయనలో చలనం ఆయన నోరు పడిపోయింది. కాలూ చేయి పడిపోయింది. రెండు కళ్ళవెంట జలజలా నీళ్ళు. నాకు దుఃఖం ఆపుకొనే శక్తి లేకపోయింది.

ఆయన చేయి మీద నా దుక్కపు తడి. తల అడ్డంగా ఊపాడు. అది నన్ను ఏడ్వొద్దని చెప్పే సైగ. ఏడిస్తే ఓడిపోతావురా అనే సంకేతం. చప్పున నాలో కన్నీళ్ళు ఇంకిపోయాయి. నా వెక్కిళ్ళు ఆగింది ఆయనకి వినపడింది. తనలో ఇప్పుడు తృప్తి. పూర్తిగా చలనాన్ని, స్పృహని కోల్పోయాడు.

డాక్టర్లు బతకడని డిశ్చార్జి చేశారు. జీపులో తీసుకొస్తుంటే మధ్యలోనే వెళ్ళిపోయారు.

"నాగినీ! నువ్వెప్పుడైనా నీకిష్టమైన వాళ్ళు చివరి శ్వాస విడవటం చూశావా" అడిగాను.

"లేదు" కారుతున్న నా కన్నీళ్లని తుడుస్తూ అంది.

"నేను చూశాను. మృత్యువెలా ఉంటుందో. మా నాన్న గావుకేక పెట్టి శరీరమంతా బిగించి నెమ్మదిగా చివరి నిశ్వాసని వదలటం చూశాను."

ఆ తర్వాత జీవితం మీద ప్రేమతో గాక కసితో బతకడం నేర్చుకున్నా. తిన్నా తినకున్నా నేనేదో సాధించాలనే తపన నన్ను ముందుకు నడిపించింది. ఎలాగైనా ఉద్యోగం సంపాదించాక పిచ్చిపిచ్చిగా బట్టలు కొనాలి. వాటికి విలువ లేకుండా చేయాలి. నేనూ, నావాళ్ళూ ఏనాడూ బట్టలు లేవని బెంగపడకూడదు.

కడుపులో ఆకలి తీరకున్నా పర్వాలేదు. ఒంటిని కప్పుకునేందుకు బట్టలుండాలి. ఆదిమ సమాజంలో లాగా ముందు కూడు కాదు. ఇప్పుడు మన సమాజానికి గుడ్డ. తిన్నామో తినలేదో ఎవడూ చూడటం లేదు. గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని కాపాడుకోవాలన్నా, ప్రదర్శించాలన్నా గుడ్డలు కావాలి. అందుకే నా సంపాదనలో ప్రతీనెలా కొత్త బట్టలుకొంటాను. నీకోసం, నా కోసం తమ్ముడు, అమ్మకోసం. వాటి మీద కసితీర్చుకుంటున్నాను.

ఆవేశంగా అన్నాను. నాగిని నాలోని ఆవేశాన్ని చూసి నవ్వింది. "ఇంత బాధని లోపల దాచుకొని ఇన్నాళ్ళూ చెప్పకుండా దాస్తావా? నీకు శిక్ష తప్పదు" అంటూ నన్ను అల్లుకుపోయింది.

☆ ☆ ☆

నేను కాలేజీకి, తను ఆఫీసుకు బయల్దేరాం. నేను రోజూ చూసే ఓ బాబు కోసం వెదుకుతున్నాను రోడ్డుమీద. మా ఇంటిముందరి రోడ్డు మీద చిరిగిన లాగు, అంగీ తొడుక్కొని ఓ పిల్లాడు స్కూలుకెళ్తున్నాడు. వాణ్ణి కేకేసి పిల్చాను.

నాగినీ నిన్న తెచ్చిన బట్టల్లో స్కూలు డ్రెస్సు ఉంది తీసుకురా. ఆశ్చర్యపోయింది తను. ఆనందంగా తెచ్చి ఇచ్చింది.

వాడు "నాకేనా సార్ ఇవి" ఆనందంతో అన్నాడు. "నీకే బాబూ. ఇదిగో ఈ షూ కూడా" అంటూ వాడికి ఆ డ్రెస్సు, షూ తొడిగింది నాగిని. వాడికంట కన్నీళ్ళు. ఆనందంతో మెరిసిన కన్నీళ్ళు నాలోనూ. వ్యక్తులుగా ఒకరికొకరు చేసుకునే సాయం. ఇది. సమస్యకు పూర్తి పరిష్కారం కాదని తెలుసు. తాత్కాలికం... అయినా అందులోనూ తృప్తి. వెంటనే భయంతో "అమ్మకొడ్తుంది. నాకొద్దు" అన్నాడు. నవ్వాం.

"మేం మీ అమ్మకు చెప్తాంలే! బడికెళ్ళు. టాటా!" వాడు టాటా చెప్తూ గంతులేస్తూ వెళ్లాడు. వాడివేపే చూస్తూ మొన్న కలలో కన్పించిన తన రూపాన్ని పోల్చుకున్నాడు. ★

ఆడబొమ్మ!?

కొండబాబు

"అందాల బొమ్మవంటే ఒప్పుకుంటాను కానీ, అన్నింట్లో నాతో సమానమా?" వెటకారంగా నవ్వాడు కమల్.

"ఏంకాదా?" తిరిగి ప్రశ్నించింది శ్రీదేవి.

"ఎందులో సమానం?"

"ఎందులో కాదు?"

"నేను చేసిన ఏ పనైనా నువ్వూ చేయగలవా?" అడిగాడు కమల్.

"నువ్వు చేయలేనివి కూడా చేయగలను" ధీమాగా చెప్పింది శ్రీదేవి. తనదీ ఎక్సర్‌సైజుల బాడీ – శారీరకంగా చేయగలిగిన శక్తి ఉంది. చదువూ తెలివి తేటలూ ఉన్నాయి – మేధోపరంగానూ ఆత్మవిశ్వాసం ఉంది.

కమల్ ఆలోచించాడు. గబాలున బటన్స్ తీసి, షర్టు విప్పేశాడు. అతను చేస్తున్న పని అర్థంగాక చూస్తుండి పోయిందామె.

"నేను చేసినట్టే నువ్వు చెయ్యి" అన్నాడతను ఆటపట్టిస్తున్నట్టు.

"అంటే?" అడిగిందామె.

"నేను షర్టు తీసేశాగా.. నువ్వూ అదే పని చేయి చూద్దాం.. ఏదైనా చేయగలనన్నావుగా..." సవాల్ విసిరాడు.

శ్రీదేవికి విపరీతంగా కోపమొచ్చింది.

అంతే ఎగతాళిగా... "నువ్వు షర్టు తొడుక్కున్నావు కాబట్టి తీసేశావు. నా ఒంటిపై షర్టు లేదు కాబట్టి ఆ ప్రసక్తే లేదు. చౌకబారు తెలివితేటలు ప్రదర్శించకు" అంటూ క్లాసు తీసుకుంది.

ఇందులో కమల్ సవాల్ చేయడం వరకు ఒక సినిమాలోని సన్నివేశం. ఆ సన్నివేశంలో అతని సవాల్‌కు ఆమె సిగ్గుపడి పోవడంతో ఆ సీను కట్టవుతుంది. ఆ అంశం రీజనింగ్‌కు నిలవదని చెప్పడానికే సీను పొడిగింపు.

ఇదే కాదు.. చాలా సినిమాలలో స్త్రీలనగానే చూసే, చూపే దృష్టి 'అందమైన శరీరమనే'. ఆ రీత్యా ఆ పరిమితులను తామే విధించి, వాటిపైనే వెటకారపు హాస్యాలల్లడమూ (ఉపోద్ఘాతపు సన్నివేశంలోలాగా) సినిమాల్లో చూస్తుంటాం.

మాటలు, దృశ్యాలే కాదు పాటలు కూడా అలాగే ఉంటాయి.

'అందాల ఆడబొమ్మ... ఎంతబాగుంది ముద్దుగుమ్మ' లాంటి పాటలెన్నో.

నేడొస్తున్న అత్యధిక సినిమాల్లో హీరోయిన్‌కు లేదా కొన్ని ఇతర స్త్రీ పాత్రలకు వ్యక్తిత్వం ఉండదు. అందమైన శరీరమే ఉంటుంది. ప్రేక్షకులు ఎక్కడ మిస్సవుతారో అనుకుంటారేమో ఆ సినిమాల సృష్టికర్తలు మాటలు, పాటల్లో సైతం వారిని 'ఆడబొమ్మలు'గా చిత్రీకరిస్తారు. దీని వెనుక పితృస్వామిక పెట్టుబడిదారీ భావజాలం ఇమిడి ఉంది. అందుకే అన్నిటా అవే పలుకుబడులు వినిపిస్తుంటాయి.

స్త్రీలనగానే వారూ మానవ సమాజం స్రష్టలు, భాగస్వాములనే విషయం మరిచి రాయడం, కూయడం అందుకే సజావుగా కానిచ్చేస్తుంటారు.

పురుషుడికి ఎందులో తక్కువ కాని స్త్రీని కేవలం 'ఆడబొమ్మ'గా పేర్కొనడంలో ఈ సామాజిక ఉద్దేశం ఏమిటంటే...

బొమ్మనేది ఆడుకునేది. ఆడబొమ్మ పురుషులు ఆడుకునేది అని చెప్పడమే. కాదూ లేదూ.. అని ఎవరైనా వాదిస్తే... అన్ని విధాలా పరీక్షలు పెడతారు. అన్నిటా నెగ్గితే... పై సన్నివేశాలలో లాగ సామాజిక పరిమితుల గీత మీద గట్టి పరీక్షకు నిలవమంటారు. అసలు శక్తి సామర్థ్యాలకూ, సామాజిక పరిమితులకూ లింకు పెట్టడమే తప్పు. స్త్రీయే కాదు.. పురుషుడు కూడా తగిన మేర వంటిని కప్పుకోవడం సామాజిక రీతి. ఆ రీతి తప్పితే పురుషుడికి ఇబ్బంది లేక పోవచ్చు. నరనరాన స్త్రీ అంటే బొమ్మ అనే కాముక దృష్టిని నింపుకున్న సమాజంలో.. అలా చేస్తే స్త్రీకి నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఆ ప్రమాదం అంచున నిలబెట్టి శక్తి సామర్థ్యాలకు కొలమానాలు వేసే ప్రబుద్ధులు సినిమాల్లోనే కాదు సమాజంలోనూ ఉన్నారు. స్త్రీనైనా పురుషుడినైనా వారు నడుచుకోవాలనుకున్న రీతులను దాటి నడిస్తేనే 'నిరూపించుకోవడం' అవుతుందంటే ఆ గీటురాయి సరైందే కాదు. అసలు ఎటువంటి ప్రయోజనం లేని నిరూపణలు అర్థం లేనివి. వ్యర్థమైనవి. నష్టం చేకూర్చేవీ అంతే. ఇవి – 'సిగరెట్ తాగితేనే మగాడివి... మందు తాగితేనే పురుషుడివి' లాంటి నష్టం చేకూర్చే పెట్టుబడిదారీ ప్రొవోకింగ్ లాంటివి తప్ప వేరేవి కాదు. కావున అలాంటి భావజాలాన్ని.. వాటిని ప్రచారంలో పెట్టే పలుకుబడులనూ నిరసించాలి సుమా! ★

పాఠక స్పందన

అలరించిన 'కసాపురం'

27వ తేదీ ఆదివారం సంచికలో టూరిస్ట్ గైడ్ శీర్షికన ప్రచురించిన 'కనువిందు చేసే కసాపురం' ఎంతగానో అలరించింది. ముఖ్యంగా నెట్టికంటి ఆంజనేయస్వామి కసాపురం అనేది ఎలా వచ్చిందో తెలుసుకున్నాం. అలాగే రాజబాబు అవార్డును నేటి తరం హాస్యనటి శ్రీలక్ష్మి దక్కించుకోవడం విశేషం. ఈ వారం ప్రచురించిన అంశాలన్నీ మాకు నచ్చాయి.

– బలుసా లక్ష్మయ్య, గిద్దలూరు

ఇంతిసంగతులు విజ్ఞానదాయకం

27వ తేదీ సంచికలో ఇంతిసంగతులు శీర్షికన ప్రచురించిన 'చంపదెబ్బ నాకు – తగిలేది నీకు' చాలా విజ్ఞానదాయకంగా వుంది. అలాగే భవిష్యత్ భారతం, టూరిస్ట్ గైడ్ శీర్షికలు కూడా చాలా బాగున్నాయి. మరిన్ని ఆసక్తి దాయకమైన శీర్షికలు ప్రచురించాలని కోరుతున్నాము.

– టి.మహేష్, పూసపాటిరేగ, విజయనగరం

'గాయబడుతున్న బాల్యం' నచ్చింది

అక్టోబర్ 27వ తేదీ సంచికలో ప్రచురించిన 'గాయపడుతున్న బాల్యం' కవిత చాలా బాగుంది. అందులోని ప్రతిపదం మమ్ముల్ని ఆలోచింప చేసింది. ఇటువంటి చక్కటి కవితలు మరిన్ని ప్రచురించాలని కోరుతున్నాం.

– జి.ఎల్లాస్వామి, బి.రమాదేవి, బి.రాధిక, గర్మిళ్ళపల్లి, వరంగల్

గ్రంథాల పునరుద్ధరణ ఆసక్తి దాయకం

27వ తేదీ ఆదివారం ప్రజాశక్తిలో ప్రచురించిన కవర్ స్టోరీ చాలా బాగుంది. వరద నీటిలో తడిసిపోయిన లక్షా పాతికవేల అపురూప గ్రంథాలను పునరుద్ధరించిన తీరు ఆద్యంతం ఆసక్తిదాయకంగా సాగింది. ఆధునిక విజ్ఞానానికి జోహార్లు!

– మానస, మచిలీపట్నం